స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 47 | సోమవారం, 6 జులై, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 47 | MONDAY, JULY 6, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## వ్యవసాయంలో డిజిటల్ విప్లవం

- ఫెర్టిలైజర్ యాప్‌కు రైతుల విశేష ఆదరణ
- యూరియా పంపిణీలో పారదర్శకత.. అక్రమాలకు చెక్
- భూమి ఆధారిత పంపిణీతో దేశానికే ఆదర్శంగా తెలంగాణ
- మంత్రి తుమ్మల

2

# మెట్రో నిర్ణయాలపై అమలేదీ ?



## ఫేజ్1 టేకోవర్, ఫేజ్2 విస్తరణపై అధ్యయనానికి 'ఎస్‌బిఐ క్యాప్స్' నియామకంలో జాప్యం

- విధివిధానాల్ని వెంటనే ఖరారు చేయాలి
- కేంద్ర మంత్రులు ఖట్టర్, కిషన్‌రెడ్డిలు తక్షణమే ప్రత్యేక చొరవ చూపండి
- మెట్రో విస్తరణలో జాప్యం లేకుండా చూడండి
- కేంద్ర మంత్రులకు సీఎం రేవంత్ అత్యవసర లేఖలు
- ఫేజ్-2 విస్తరణకు తక్షణమే ఆమోదం తెలపాలి
- రాష్ట్ర ప్రభుత్వానికి ఫేజ్-1 బదిలీని వేగిరం చేయాలి
- ప్రాజెక్టు ఆలస్యమయ్యే ప్రతి నెలా భారీ మూల్యం
- జూన్‌లో జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు ఇప్పటికీ అమలు కాలేదు
- లేఖల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవేదన




మెట్రో ఫేజ్-1 తెలంగాణ ప్రభుత్వానికి బదిలీ, ఫేజ్-2 వేగంగా అమలైతే నగర ప్రజా రవాణా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుంది. హైదరాబాద్ అభివృద్ధికి కొత్త ఊపు వస్తుంది. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ్యక్తిగతంగా, ప్రత్యేకంగా జోక్యం చేసుకోవాలి. హైదరాబాద్ మెట్రో భవిష్యత్తు ఆయన చేతుల్లోనే ఉంది. పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను ముందుకు కదిలించేందుకు స్వయంగా కేంద్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడాలి.
**- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్ ప్రతినిధి, జూలై 5 (వార్త వేదిక సూర్య):

రాష్ట్ర భవిష్యత్తు ప్రగతికి, హైదరాబాద్ మహానగర ప్రజా రవాణా వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే మెట్రో రైలు ప్రాజెక్టు విస్తరణ (ఫేజ్-2), నిర్వహణ (ఫేజ్-1) విషయాల్లో కేంద్ర ప్రభుత్వం వెంటనే ప్రత్యేక చొరవ చూపాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఫేజ్-2 నిర్మాణానికి తక్షణమే పరిపాలన, ఆర్థిక ఆమోదం తెలపాలని, ఫేజ్-1 ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేసే మిగతా 2లో..



## మునుగోడులో ఒక్కరికీ కంటి సమస్యలు ఉండొద్దు

- ప్రతి మనిషికి కంటి సమస్యలు లేకుండా చేయించే బాధ్యత నాది
- ఇప్పటివరకు 2325 మందికి ఆపరేషన్ చేయించా
- మీకు నేనున్నా ధైర్యంగా వెళ్లి ఆపరేషన్ చేయించుకొని రండి
- కంటి శస్త్ర చికిత్సకు ఎంపికైన వారికి ఆత్మీయ భరోసా
- 15వ విడత ఉచిత కంటి వైద్య శిబిర ప్రారంభోత్సవంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



చౌటుప్పల్, జులై 5 (వార్తా వేదిక సూర్య):

మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఏ ఒక్కరు కూడా కంటి సమస్యలతో బాధపడొద్దని, ప్రతి ఒక్కరికి కంటి సమస్య లేకుండా చేయించే బాధ్యత నాదని అన్నారు.మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి . తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఏ ఒక్కరు కంటి సమస్యలతో బాధపడొద్దనే ఆలోచనతో ఉచిత కంటి వైద్య శిబిరాలకు శ్రీకారం చుట్టారు.. దాంట్లో భాగంగానే 15వ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని చౌటుప్పల్ మండలం చౌటుప్పల్ మున్సిపాలిటీ ప్రజలకు కలిపి ఆదివారం చౌటుప్పల్ మిగతా 2లో..

## లోపాలు దాచి బీఆర్‌ఎస్ దుష్ప్రచారం

- ప్రజలు, రైతులను తప్పుదోవ పట్టించేలా బీఆర్‌ఎస్ దుష్ప్రచారం
- బ్యారేజీల పునాదుల్లో లోపాలున్నట్లు ఎన్డీఎస్‌ఏ చెప్పింది
- 'కన్నెపల్లి' నుంచి నీటి ఎత్తిపోత అసాధ్యం
- మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ధ్వజం
- బీఆర్‌ఎస్ తప్పిదాలతోనే 'కూలేశ్వరం'
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో నిర్మాణ లోపాలను దాచి ప్రజలు, రైతులను తప్పుదోవ పట్టించేలా బీఆర్‌ఎస్ దుష్ప్రచారం చేస్తోందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ధ్వజమెత్తారు. ప్రాజెక్టును రాజకీయ ప్రచార సాధనంగా మార్చి రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టిన ఘనత ఆ పార్టీదేనని మండిపడ్డారు. సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కన్నెపల్లి పంప్‌హౌస్ ద్వారా నీటిని ఎత్తిపోయవచ్చంటూ బీఆర్‌ఎస్ నేతలు చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేశారు. "పంపులు ఆన్ చేయడం సాధ్యం కాదు... అసలు చేయలేం. శాస్త్రీయ పునరుద్ధరణ పూర్తయ్యే వరకూ మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పరిధిలో నీటి నిల్వ చేయరాదని జాతీయ మిగతా 2లో..



## కేసీఆర్‌పై కక్షతో రైతులకు శిక్ష

- రెండు పిల్లర్ల రిపేరుకు ఎల్‌అండ్‌టీ మరమ్మతు చేస్తామన్నా 31 నెలలుగా ఎందుకు ఆపారు?
- చేతగాకపోతే తప్పుకోండి.. కాళేశ్వరాన్ని కేసీఆర్‌కు వారం అప్పగిస్తే.. ఊరూరా నీళ్లు పారిస్తం
- కన్నెపల్లి పంప్‌హౌస్‌ను ముట్టడించి మోటార్లు ఆన్ చేస్తాం
- ప్రభుత్వానికి బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్
- యూరియా, కరెంటు ఇవ్వాల్సి వస్తదనే నీళ్లిస్తలేరు
- మేం రైతుల కోసం వస్తే సీఎంకు భయమెందుకు?
- కన్నెపల్లికి వెళ్లకుండా మమ్మల్ని కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకున్న తీరును తెలంగాణ సమాజం చూసింది
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డికి సిగ్గుంటే తక్షణమే పంప్‌హౌస్‌లు ప్రారంభించాలె: కేటీఆర్

వరంగల్, జూలై 5 (వార్త వేదిక సూర్య):

' అయ్యా రేవంత్ రెడ్డీ.. నీకు మనసు లేకపోతేనో.. తెలివిలేక పోతేనో మా నాయకుడు కేసీఆర్‌కు వారం రోజులు కాళేశ్వరాన్ని అప్పగించు.. నువ్వేం భయపడకు.. నీ పదవి మళ్లీ నీకే ఇస్తం.. మేడిగడ్డను రిపేర్ చేసి చూపిస్తం.. మొత్తం తెలంగాణ అంతా నీళ్లు పారించి సస్యశ్యామలం చేసి చూపించే బాధ్యత మాది' అని కాంగ్రెస్ సర్కార్‌కు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. కాళేశ్వరం పంప్‌హౌస్ నుంచి వెంటనే నీటిని ఎత్తిపోసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఒకవేళ నీటిని ఎత్తిపోయకపోతే యాభై, అరువై వేల మందితో కలిసి వచ్చి కన్నెపల్లిని ముట్టడించి పంపులను ఆన్‌చేసి రైతులకు నీళ్లు ఇస్తామని హెచ్చరించారు. ఓవైపు రాష్ట్రంలో కరువు పరిస్థితులు, మరోవైపు ఎల్‌నినో ప్రభావం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన కన్నెపల్లి పంప్ హౌస్ సమీపంలో గోదావరి నదీ ప్రవాహాన్ని కేటీఆర్ ఆదివారం పరిశీలించారు. అనంతరం శాసనమండలిలో విపక్షనేత సిరికొండ మధుసూదనాచారి, మా జీ మంత్రులు గంగుల కమలాకర్, జగదీశ్ రెడ్డి, జీవన్‌రెడ్డి, సత్యవతి రాథోడ్, కొప్పుల ఈ శ్వర్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, డాక్టర్ సంజయ్, పాడి కౌశిక్‌రెడ్డి, ఎమ్మె ల్సీ తక్కళ్లపల్లి మిగతా 2లో..



మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి, సీఎం రేవంత్‌రెడ్డికి సిగ్గుంటే తక్షణమే పంపులు ప్రారంభించి నీటిని ఎత్తిపోసి జలాశయాలను నింపాలె. లక్షల క్యూసెకుల నీటిని వృథాగా కిందికి పారదోలుతున్న అంశంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులను రైతులు గల్లా పట్టి అడుగాలె. రైతుల గోస పట్టించుకొని ప్రభుత్వం వెంటనే పంపులు ఆన్‌చేసి నీటిని ఎత్తిపోయాలె. లేదంటే 50, 60 వేల మందితో కన్నెపల్లి పంప్‌హౌస్‌ను ముట్టడించి మేమే ఆన్‌చేస్తం.
**-కేటీఆర్ (బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్)**







## దేశంలో 55కు పైగా ఇంజినీరింగ్ కళాశాలల మూసివేత

- వెల్లడించిన ఏఐసీటీఈ
- ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రల్లో అత్యధికంగా 12 చొప్పున..
- తెలంగాణలో 4 కాలేజీల మూత

2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సోమవారం
6 జులై, 2026
సంపుటి: 2 | సంచిక: 47
Follow:

## దేశంలో 55కు పైగా కళాశాలల మూసివేత

న్యూఢిల్లీ: దేశంలో 2025–26 విద్యా సంవత్సరంలో 55కు పైగా ఇంజినీరింగ్ కళాశాలలను వివిధ కారణాలతో మూసివేసినట్టు ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసీటీఈ) వెల్లడించింది. ఇందులో మూడు ప్రభుత్వ ఎయిడెడ్‌వి కాగా, మిగతావి ప్రైవేట్ కాలేజీలు. అయితే ఈ కాలేజీల్లో ప్రవేశానికి అప్పటికే నమోదు చేసుకున్న విద్యార్థులు తమ డిగ్రీని పూర్తి చేయడానికి అనుమతించినట్టు తెలిపింది. మొత్తం 58 ఇంజినీరింగ్, సాంకేతిక కళాశాలలు క్రమంగా మూతపడ్డాయని వివరించింది. వీటిలో యూపీ, మహారాష్ట్రల్లో అత్యధికంగా 12 కాలేజీలు చొప్పున ఉన్నాయి. మధ్యప్రదేశ్‌లో 8, తెలంగాణ, పంజాబ్ రాష్ట్రాల్లో నాలుగు చొప్పున, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్‌లో మూడు చొప్పున, గుజరాత్, కర్ణాటక, తమిళనాడు, హర్యానా, ఒడిశా, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్‌ల్లో రెండేసి మూతపడ్డాయి. దేశవ్యాప్తంగా వివిధ సాంకేతిక, ఇంజినీరింగ్ కాలేజీల్లో అందిస్తున్న 950కు పైగా కోర్సులను కూడా మూసివేసినట్టు అధికారులు తెలిపారు. కళాశాలల మూసివేతకు పలు కారణాలు ఉన్నట్టు ఏఐసీటీఈ తెలిపింది. తక్కువగా విద్యార్థుల నమోదు, అవసర మైన ఫ్యాకల్టీల నియామకంలో వైఫల్యం, సంస్థ నిర్వహణకు కావాల్సిన మౌలిక సదుపాయాల లేమి, నిబంధనలు పాటించడంలో విఫలం వంటి కారణాలు ఉన్నట్టు పేర్కొంది.

## లోపాలు దాచి బీఆర్ఎస్ దుష్ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

డ్యామ్ భద్రతా సంస్థ స్పష్టంగా ఆదేశించింది. మూడు బ్యారేజీల పునాదుల్లో తీవ్రమైన నిర్మాణ లోపాలు ఉన్నట్లు తేల్చింది'' అని స్పష్టం చేశారు. కాళేశ్వరం సమస్యను రాజకీయ కోణంలో కాకుండా ఇంజినీరింగ్ కోణంలో చూడాలని సూచించారు. ఇది ఒక్క పిల్లర్ సమస్య కాదు... ఒక్క గేట్ సమస్య కాదు.. మొత్తం మేడిగడ్డ బ్యారేజీ పునాది వ్యవస్థ సమగ్రతకు సంబంధించిన సమస్య అని పేర్కొన్నారు. లోపాలను సరిచేయకుండా నీటిని నిల్వ చేస్తే భద్రాచలం సహా దిగువ ప్రాంతాలకు ప్రమాదం సంభవించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలకు సంబంధించిన విషయంలో ప్రభుత్వం ఏమాత్రం రాజీ పడదని స్పష్టం చేశారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించిన ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టును అమలు చేసి ఉంటే ఉత్తర తెలంగాణకు గ్రావిటీ ద్వారా 80 టీఎంసీల స్థిర నీటి భద్రత లభించి ఉండేదని ఉత్తమ్ తెలిపారు. ఆ ప్రాజెక్టును కాళేశ్వరంగా మార్చి.. ఉత్తర తెలంగాణ భవిష్యత్తుతో బీఆర్ఎస్ ఆటలాడిందని విమర్శించారు. స్వార్థం, అత్యాశ, సాంకేతికతో రాజీ ఫలితమే నేటి కాళేశ్వరం సంక్షోభమని వ్యాఖ్యానించారు. మూడు బ్యారేజీల్లో గ్రౌండ్ పెనిట్రేటింగ్ రాడార్ సర్వేలు, 80 మీటర్ల లోతు వరకు బోర్ హోల్స్, హైడ్రాలిక్ మోడలింగ్, కంప్యూటేషనల్ ఫ్లూయిడ్ డైనమిక్స్, డిజిటల్ ట్విన్ సిమ్యులేషన్లు వంటి అత్యాధునిక పరీక్షలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రస్తుత వర్షాకాలంలో డిజైన్లను ఖరారు చేసి, వరదలు తగ్గిన వెంటనే బ్యారేజీల పునరుద్ధరణ పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. ఆగస్టు 2027 నాటికి పనులు పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. శాస్త్రీయ పునరుద్ధరణ పూర్తయి, సీడబ్ల్యూసీ అనుమతులు వచ్చిన తర్వాతే మూడు బ్యారేజీలు నిర్వహణలోకి వస్తాయని స్పష్టం చేశారు. కాళేశ్వరం పునరుద్ధరణతో పాటు తుమ్మిడిహెట్టి నుంచి గ్రావిటీ ద్వారా 80 టీఎంసీల నీటిని తెలంగాణకు తీసుకురావడానికి ప్రభుత్వం ప్రత్యామ్నాయ ప్రణాళికలను వేగవంతం చేసిందని తెలిపారు.

# మెట్రో నిర్ణయాలపై అమలేదీ?

(మొదటి పేజీ తరువాయి)



ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ రెండు అంశాలు పరస్పరం ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నందున.. కేంద్ర ప్రభుత్వం ఎలాంటి జాప్యం లేకుండా తక్షణమే నిర్ణయాలు తీసుకోవాల న్నారు. ఈ మేరకు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డిలకు శనివారం సీఎం వేర్వేరు గా లేఖలు రాశారు. మెట్రో ప్రాజెక్టు అమలులో జరి గే ఆలస్యం వల్ల ప్రతి నెలా ధరల పెరుగుదల, వడ్డీ భారం, నిర్మాణ సామగ్రి వ్యయం పెరిగి ప్రాజెక్టుపై రూ.వేల కోట్ల అదనపు భారం పడే ప్రమాదం ఉంద ని లేఖల్లో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ లేఖల ప్రతి ని ముఖ్యమంత్రి కార్యాలయం ఆదివారం మీడియాకు విడుదల చేసింది. ఇందులో.. హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ విషయంలో కేంద్ర మంత్రులు మనోహర్‌లాల్ ఖట్టర్, కిషన్‌రెడ్డి వ్యక్తిగతంగా ప్రత్యేక చొరవ తీసుకోవాలని సీఎం కోరారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ, రైల్వే శాఖలతో స్వయంగా మాట్లాడి, పెండింగ్‌లో ఉన్న అంశాలను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. జూన్ 23న రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో, 24న పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో.. రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సమక్షంలో జరిగిన కీలక సమావేశాలను లేఖలో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా గుర్తుచేశారు. ఆ సమావేశాల్లో.. హైదరాబాద్ మెట్రో ఫేజ్–1 బదిలీ, ఫేజ్–2 విస్తరణపై ఎంతో విస్తృతంగా చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నప్పటికీ, ఇప్పటివరకు వాటిలో ఒక్కటి కూడా అమల్లోకి రాలేదంటూ అసంతృప్తి, ఆందోళన వ్యక్తం చేశారు. ఆ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల ప్రకారం కేంద్ర ప్రభుత్వం గుర్తించిన ఎస్‌బీఐ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్ (ఎస్‌బీఐ క్యాప్స్)కు హైదరాబాద్ మెట్రో ఫేజ్–1 విలువ నిర్ధారణ, ఆర్థిక పరిస్థితుల సమీక్ష, తెలంగాణ ప్రభుత్వానికి బదిలీకి అవసరమైన ఆర్థిక పరిశీలన బాధ్యతలు అప్పగించాలనే అంగీకారం కుదిరిందని సీఎం తెలిపారు. అలాగే ప్రస్తుతం ఉన్న అధిక వడ్డీ రుణాలను తక్కువ వడ్డీ రుణాలుగా మార్చే రీఫైనాన్సింగ్ అవకాశాలను కూడా ఎస్‌బీఐ క్యాప్స్ పరిశీలించాలని నిర్ణయించిన విషయాన్ని గుర్తు చేశారు. మెట్రో ఫేజ్–2 నిర్మాణానికి భారీ స్థాయిలో పెట్టుబడులు అవసరమవుతాయని, అందుకే ఫేజ్–2కు అవసరమైన ఆర్థిక నమూనా, దీర్ఘకాలిక రుణాల సమీకరణ, వివిధ నిధుల వనరుల అన్వేషణ, సమగ్ర ఆర్థిక వ్యూహానికి కూడా అదే సంస్థ రూపకల్పన చేయాలని నాటి భేటీలో నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ ప్రక్రియ కోసం టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ (టీవోఆర్)ను వెంటనే ఖరారు చేయాలని కేంద్రాన్ని కోరారు. ఈ మొత్తం వ్యవహారాన్ని సమన్వయం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే మునిసిపల్ పరిపాలన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని నోడల్ అధికారిగా నియమించిన విషయాన్ని లేఖలో ప్రస్తావించారు.

### ఇకపై జాప్యం చేయొద్దు..

జూన్‌లో నిర్ణయం తీసుకుంటే ఇప్పటిదాకా ఎస్‌బీఐ క్యాప్స్‌ను కేంద్రం అధికారికంగా నియమించలేదని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్‌ను కూడా ఇంకా రాష్ట్ర ప్రభుత్వానికి పంపలేదన్నారు. దీంతో మెట్రో ఫేజ్–1 బదిలీ ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయిందని, ఇది రోజువారీ నిర్వహణలోనూ ఇబ్బందులకు దారితీస్తోందని తెలిపారు. అంతేకాకుండా ఎస్‌బీఐ క్యాప్స్ నియామకం ఆలస్యం కావడం వల్ల మెట్రో ఫేజ్–2 సమగ్ర ప్రాజెక్టు నివేదికలకు కేంద్ర అనుమతులు కూడా ఆలస్యమవుతున్నాయని చెప్పారు. ఇకపై ఎలాంటి జాప్యం చేయకుండా అన్ని ప్రక్రియలను వేగంగా పూర్తి చేయాలని కేంద్రాన్ని కోరారు. మెట్రో ఫేజ్–1 తెలంగాణ ప్రభుత్వానికి బదిలీ, ఫేజ్–2 వేగంగా అమలైతే నగర ప్రజా రవాణా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ్యక్తిగతంగా జోక్యం చేసుకోవాలని కోరారు. 'హైదరాబాద్ మెట్రో భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది. పెండింగ్ ఫైళ్లను ముందుకు కదిలించేందుకు కేంద్రం పెద్దలతో మాట్లాడాలి' అని రేవంత్ కోరారు.

# కేసీఆర్‌పై కక్షతో రైతులకు శిక్ష

(మొదటి పేజీ తరువాయి)



రవీందర్‌రావు, మాజీ ఎంపీలు బోయినపల్లి వినోద్‌కుమార్, మాలోత్ కవిత, బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు పుట్ట మధూకర్, వొడితెల సతీశ్‌కుమార్, గండ్ర వెంకటరమణారెడ్డి, పెద్ది సుదర్శన్‌రెడ్డి, గొంగిడి సునీత, బాల్క సుమన్, అరూరి రమేశ్, రసమయి బాలకిషన్, తాటి కొండ రాజయ్య, చల్లా ధర్మారెడ్డి, జీవన్‌రెడ్డి, సుంకె రవిశంకర్, నడిపెల్లి దివాకర్‌రావు, ఎన్.భాస్కర్‌రావు, బొల్లం మల్లయ్య యాదవ్, చిరుమర్తి లింగయ్య, మాజీ ఎమ్మెల్సీ నారదా సు లక్ష్మణ్‌రావు, పార్టీ నాయకులు వాసుదేవ రెడ్డి, నాగుర్ల వెంకటేశ్వర్లు, పెద్ది స్వప్న, బడే నాగజ్యోతి, లక్ష్మణ్‌బాబు తదితరులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కన్నెపల్లి పంప్‌హౌస్ పరిశీలనకు కేటీఆర్‌తోపాటు బయల్దేరిన బీఆర్ఎస్ బృందాన్ని జనగామ జిల్లా పెంబర్తి వద్ద జాతీయ రహదారిపై బారికేడ్లు పెట్టి అడ్డుకుంటున్న పోలీసు బలగాలు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు, పోలీసులకు మధ్య తోపులాట ఉద్రిక్తతకు దారితీసింది.

### వారం రోజులు అప్పగించండి

కాళేశ్వరం ప్రాజెక్టును వారం రోజులు కేసీఆర్‌కు అప్పగిస్తే మేడిగడ్డను రిపేర్ చేసి, రాష్ట్రమంతా నీళ్లు పారించి సస్యశ్యామలం చేసి చూపిస్తామని కేటీఆర్ సవాల్ విసిరారు. 'కండ్లముందట లక్షల క్యూసెక్కుల నీరు వృథాగా సముద్రంలోకి పోతున్నాయి. గోదావరి నుంచి వస్తున్న పాయను కన్నెపల్లికి మళ్లిస్తే నీళ్లు మేడిగడ్డను ముట్టుకోకుండా ఎత్తిపోయవచ్చు' అని వివరించారు. కన్నెపల్లి వద్ద పంప్‌లు ఆన్‌చేస్తే పదమూడున్నర కిలోమీటర్లు గ్రావిటీ ద్వారా అన్నారం చేరుతాయని, అక్కడి నుంచి 93 మీటర్ల నుంచి ఎత్తిపోస్తే తెలంగాణ అంతా నీరు పారించవచ్చని సూచించారు. 'నల్లగొండ, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్ రైతన్నలారా ఇటు చూడం డి. నీళ్లు వృథాగా పోతున్నయి. ప్రభుత్వం సోయి లేకుండా రైతులను మోసం చేస్తున్నది. ఈ అన్యాయంపై ఆలోచనలు చేయండి.. కేసీఆర్ ఉంటే పరిస్థితి ఇలా ఉండేదా? ఇతర ఖర్చులు పక్కన పెట్టయినా సరే రైతు బంధు వేస్తుండె.. పంటలకు నీళ్లిస్తుండె.. పంటలు కొంటుండె' అని కేటీఆర్ గుర్తుచేశారు. 'కేసీఆర్ సృష్టించిన అద్భుతం కాళేశ్వరంతో తెలంగాణ రాష్ట్రం దేశానికి అన్నం గిన్నెగా మారింది' అని తెలిపారు. 'ప్రభుత్వం దిగివచ్చి సమస్యను పరిష్కరించకుంటే పార్టీ అధినేత కేసీఆర్‌తో సంప్రదించి అవసరమైతే త్వరలోనే 50–60 వేల మందితో కన్నెపల్లి పంప్‌హౌస్‌ను ముట్టడిస్తం. మేమే కన్నెపల్లి పంపులను ఆన్‌చేసి తెలంగాణ అంతా నీళ్లు పారిస్తం' అని అల్టిమేటం జారీ చేశారు. రైతులకు ఎప్పుడూ బీఆర్ఎస్ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. తమ్మిడిహట్టి సామర్థ్యం 16 టీఎంసీలేనని, కానీ కాళేశ్వరం ప్రాజెక్టు రూపకల్పనతో అది 142 టీఎంసీలకు పెంచింది కేసీఆర్ అని కేటీఆర్ గుర్తుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మొత్తం 370 పిల్లర్లున్న మూడు బరాజ్‌లలో ఒక్క బరాజ్‌లోని ఒక్క బ్లాక్‌లో రెండు పిల్లర్లు మాత్రమే కుంగాయని, అదీ ఎన్నికల సమయంలో కుంగడం వల్ల అనేక అనుమానాలున్నాయని చెప్పారు. కుంగిన పిల్లర్లు.. లేదా మొత్తం బ్లాక్ తిరిగి నిర్మించినా రూ.400 కోట్ల ఖర్చవుతుందనీ, అదీ ప్రజలపై భారం పడకుండా తామే నిర్మిస్తామని ఎల్అండ్‌టీ ఇప్పటికే అనేక సందర్భా ల్లో ప్రకటించిందని చెప్పారు. కాళేశ్వరం ప్రాజె క్ట్ ద్వారా 40 లక్షల ఎకరాలకు నీరందించే బృహత్తర ప్రాజెక్ట్‌ను కేసీఆర్ మీద కోపంతో పడావుపెట్టడం దుర్మార్గమని మండిపడ్డారు.

### రైతులను శాశ్వతంగా దెబ్బతీసే కుట్ర

కాళేశ్వరం నీళ్లు ఇవ్వకపోవడం వెనుక రేవంత్‌రెడ్డి భారీ కుట్ర ఉన్నదని, అది రైతాంగాన్ని శాశ్వతంగా దెబ్బతీయడమేనని కేటీఆర్ విమర్శించారు. 'మేడిగడ్డ బరాజ్‌ను మరమ్మతు చేయిస్తే రైతులకు నీళ్లు ఇవ్వాలి. నీళ్లు ఇస్తే యూరియా సరఫరా చేయాలి. యూరియా సరఫరా చేస్తే పంట కొనాలి. పంట కొనుగోలు చేస్తే ఆ సొమ్ము చెల్లించాలి. దానికి తోడు బోనస్ వేయాలి. ఇన్ని చేసే బదులు అసలు మేడిగడ్డను రిపేర్ చేయకపోతేనే బెటర్ కదా! అనే ఆలోచనకు వచ్చే అద్భుతమైన ప్రాజెక్టును రేవంత్‌రెడ్డి పడావు పెట్టిండు' అని కేటీఆర్ ధ్వజమెత్తారు. 'తెలంగాణ నాశనమైనా పర్వాలేదనే ఉద్దేశంతోనే కాళేశ్వరం నీళ్లు ఇవ్వకుండా బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయాలనే లక్ష్యంతోనే ముందుకు పోతున్నరు' అని విమర్శించారు. రాష్ట్రానికి కాళేశ్వరం కేసీఆర్ ఇచ్చిన అద్భుత వరమని, రాష్ట్రానికి పట్టిన శనేశ్వరం రేవంత్‌రెడ్డి అని జగిత్యాల సభలో జీవన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను గుర్తుచేశారు.

# వ్యవసాయంలో డిజిటల్ విప్లవం: తుమ్మల

హైదరాబాద్, జూలై 5 ( వార్తా వేదిక సూర్య )



వ్యవసాయ రంగంలో సాంకేతికతకు పెద్దపీట వేస్తూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంస్కరణలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత–జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులను అందించడమే లక్ష్యంగా రూపొందించిన ఫెర్టిలైజర్ యాప్‌కు రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన లభిస్తోందని పేర్కొన్నారు. సాంకేతికతను రైతు సంక్షేమంతో అనుసంధానం చేస్తూ వ్యవసాయ రంగంలో తెలంగాణ కొత్త అధ్యాయానికి శ్రీకారం చుడుతోందన్నారు. రైతులకు యూరియా లభ్యతపై ఎలాంటి సందిగ్ధత లేకుండా ఉండేందుకు వ్యవసాయశాఖ ప్రతిరోజూ జిల్లాల వారీగా యూరియా నిల్వలు, విక్రయాలు, అందుబాటు వివరాలతో ప్రత్యేక బులెటిన్లు విడుదల చేస్తోందని మంత్రి వెల్లడించారు. ఈ విధానం ద్వారా రైతులకు అధికారిక సమాచారం నేరుగా చేరుతుండటంతో పుకార్లు, తప్పుడు ప్రచారాలకు అడ్డుకట్ట పడిందన్నారు. ప్రతి జిల్లాలోని యూరియా పరిస్థితిని పారదర్శకంగా ప్రజల ముందుంచడం వల్ల ప్రభుత్వంపై రైతుల విశ్వాసం మరింత పెరిగిందని చెప్పారు. రాష్ట్రంలో ప్రస్తుతం 3.39 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉండగా, ఇప్పటివరకు 2.52 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా విక్రయాలు జరిగాయని మంత్రి తెలిపారు. గత ఏడాది ఇదే కాలంలో 2.22 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే విక్రయమయ్యాయని గుర్తుచేశారు. ఫెర్టిలైజర్ యాప్ ద్వారా ఇప్పటివరకు 17.70 లక్షల మంది రైతులు 59.78 లక్షల యూరియా బ్యాగులను బుక్ చేసుకోగా, అందులో 52.86 లక్షల బ్యాగులను ఇప్పటికే కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. రైతులు తమకు సమీపంలోని ఎరువుల దుకాణాల్లో యూరియా నిల్వలను ముందుగానే తెలుసుకొని బుకింగ్ చేసుకునే అవకాశం కలగడంతో అనవసర ప్రయాణాలు, వేచి ఉండే పరిస్థితులు గణనీయంగా తగ్గాయని పేర్కొన్నారు. ఎరువుల పంపిణీలో తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన భూమి ఆధారిత అనుసంధాన విధానం దేశంలోనే వినూత్న సంస్కరణగా నిలిచిందని మంత్రి తెలిపారు. గతంలో ఆధార్ ఆధారంగా జరిగిన పంపిణీలో ఎదురైన సమస్యలకు శాశ్వత పరిష్కారంగా సాగు భూమి వివరాలతో యూరియా పంపిణీని అనుసంధానం చేశామని చెప్పారు. దీంతో నిజమైన సాగుదారుకే ఎరువు అందేలా వ్యవస్థ రూపుదిద్దుకుందని, అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్, ఒకే వ్యక్తి పలుమార్లు యూరియా కొనుగోలు చేయడం, ఇతర ప్రాంతాలకు ఎరువులను తరలించడం వంటి అక్రమాలకు గట్టి అడ్డుకట్ట పడిందన్నారు. రాష్ట్రంలోని ప్రతి యూరియా బ్యాగు కదలికపై ప్రభుత్వం నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తోందని వివరించారు. కేంద్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొ చ్చిన యాప్ ద్వారా మేడ్చల్, రంగారెడ్డి జిల్లా లకు చెందిన 68 వేల మంది రైతులు 4.69 లక్షల యూరియా బ్యాగులను బుక్ చేసుకోగా, ఇప్పటికే 3.38 లక్షల బ్యాగులను కొనుగోలు చేశారని మంత్రి తెలిపారు. డిజిటల్ విధానాన్ని రైతులు వేగంగా స్వీకరిస్తున్నారనడానికి ఈ గణాంకాలే నిదర్శనమన్నారు. వ్యవసాయ రంగంలో మరిన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలను అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోందని మంత్రి తెలిపారు. సమాచార సాంకేతికత, కృత్రిమ మేధస్సు, ఉపగ్రహ సాంకేతికత, డేటా ఆధారిత నిర్ణయ వ్యవస్థలను వ్యవసాయంలో విస్తృతంగా వినియోగించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. శాటిలైట్ ఆధారిత మట్టి పరీక్షలపై ప్రస్తుతం విస్తృత ప్రయోగాలు నిర్వహిస్తున్నామని, అవి విజయవంతమైతే రైతులకు అత్యంత ఖచ్చితమైన భూసార సమాచారం, ఎరువుల వినియోగంపై శాస్త్రీయ సూచనలు అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. తెలంగాణ అవసరాలకు అనుగుణంగా అత్యాధునిక వ్యవసాయ సాంకేతికతను రాష్ట్రానికి తీసుకురావడానికి ఇటీవల వ్యవసాయశాఖ కార్యదర్శి జర్మనీ పర్యటించి అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులతో చర్చలు జరిపినట్లు మంత్రి వెల్లడించారు. రైతులకు అవసరమైన అన్ని సేవలను ఒకే డిజిటల్ వేదికపై అందించడంతో పాటు పంటల పర్యవేక్షణ, భూసార నిర్వహణ, వాతావరణ సమాచార సేవలు, వ్యవసాయ సలహాలను మరింత ఆధునికంగా అందించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆధునిక సాంకేతికతను గ్రామీణ స్థాయికి తీసుకెళ్లడం ద్వారా వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా, పారదర్శకంగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. రైతులు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా అధికారిక సమాచారాన్నే విశ్వసించాలన్నారు.



## మునుగోడులో ఒక్కరికీ కంటి సమస్యలు ఉండొద్దు

(మొదటి పేజీ తరువాయి)

వ్యవసాయం మార్కెట్ యార్డులో నిర్వహించారు... ఈ 15వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని రిబ్బన్ కటింగ్ చేసి తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రారంభించారు. ఇప్పటివరకు 14 విడతలుగా ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి 10444 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 2325 మంది కి కంటి ఆపరేషన్లు పూర్తిచేసి 4557 మందికి కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. మునుగోడు మండల ప్రజలకు మునుగోడు లో నిర్వహించి న మొదటి విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 216 మందికి, 2వ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 108 మందికి, చండూరు మున్సిపాలిటీ ప్రజలకు మునుగోడు లో నిర్వహించిన 3వ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 129 మందికి, నాంపల్లి మండలప్రజలకు నాంపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన 4వ, విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 229 మందికి, మర్రిగూడ మండల కేంద్రంలో నిర్వహించిన 5వ, విడత కంటి వైద్య శిబిరంలో 171 మందికి, చూండురు మండల ప్రజలకు చండూరు మండలం బంగారి గడ్డలో నిర్వహించిన 6వ, విడత వైద్యశిబిరంలో 198 మందికి, ఘట్టుప్పల్ మండల కేంద్రంలో ఘట్టుప్పల్ మండల ప్రజలకు నిర్వహించిన 7వ విడత వైద్య శిబిరంలో 65 మందికి, నారాయణ్ పూర్ మండలంలో నిర్వహించిన 8 వ, విడత వైద్య శిబిరంలో 132 మందికి, చౌటుప్పల్ మున్నిపాలిటీలో నిర్వహించిన 9వ, విడత వైద్య శిబిరంలో 82 మందికి, చౌటుప్పల్ మండలంలో నిర్వహించిన 10వ, విడత వైద్య శిబిరంలో 160 మందికి, మునుగోడు లో మునుగోడు, ఘట్టుప్పల్ మండలాల ప్రజలకు నిర్వహించిన 11వ, విడత వైద్య శిబిరంలో 257 మందికి, మునుగోడు క్యాంపు కార్యాలయం ఆవరణలో చూండరు మున్సిపాలిటీ చండూరు మండల ప్రజలకు నిర్వహించిన 12 వ, విడత వైద్య శిబిరంలో 223 మందికి, మునుగోడు క్యాంపు కార్యాలయ ఆవరణలో నాంపల్లి మండల ప్రజలకు నిర్వహించిన 13 వ, వైద్య శిబిరంలో 228 మందికి, మరి గూడ మండల కేంద్రంలో మర్రిగూడ మండల ప్రజలకు నిర్వహించిన 14వ విడత వైద్య శిబిరంలో 127 మందికి కంటి ఆపరేషన్లను పూర్తి చేశారు. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా కంటి సమస్యతో బాధపడుతున్న ప్రతి తల్లి, ప్రతి తండ్రి కి పెద్దకొడుకుగా మారి కంటి శస్త్ర చికిత్సలు చేయిస్తున్నారు... రాబోయే రోజుల్లో నియోజకవర్గ వ్యాప్తంగా ఏ ఒక్కరు కూడా కంటి సమస్యతో బాధపడకుండా ఉండాలని ప్రణాళిక రూపొందించారు.. ఆ ప్రణాళికలో భాగంగానే 10 పదివేల మందికి కంటి శస్త్ర చికిత్సలు చేయించేలా టార్గెట్ పెట్టుకున్నారు. దాంట్లో భాగంగానే ఈరోజు (5–7–2026) న 15వ. విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు.. ఈవైతే శిబిరంలో 1210 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 208 కి పైగా ఆపరేషన్లకు ఎంపికయ్యారు. తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఫీనిక్స్ ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలు నిరంతర ప్రక్రియగా నిర్వహిస్తామని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కలకు వేగం

- హైదరాబాద్‌లో లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- ఉపాధి ఉన్న ప్రాంతంలోనే గృహాలు నిర్మించి అందిస్తాం: మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, జూలై 5 ( వార్తా వేదిక సూర్య )

రాష్ట్రంలోని ప్రతి అర్హ పేద కుటుంబానికి గౌరవప్రదమైన శాశ్వత నివాసం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో వివిధ వృత్తుల్లో జీవనోపాధి పొందుతున్న పేదలకు వారు పనిచేస్తున్న ప్రాంతాల్లోనే ఇళ్లు నిర్మించి అందించేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టిందన్నారు. నగరంలో లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడించారు. ఆదివారం హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన 2 బీహెచ్‌కే గృహాల పట్టాల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి మహ్మద్ అజహరుద్దీన్, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, ఎమ్మెల్యేలు అక్బరుద్దీన్ ఓవైసీ, మాజీద్ హుస్సేన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలాతో కలిసి మంత్రి లబ్ధిదారులకు పట్టాలు, తాళాలు అందజేశారు. గత పదేళ్లుగా గృహాల కోసం ఎదురుచూసిన పేదలు ఎదుర్కొన్న ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించిందని, ఇకపై సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల ఉపాధి, జీవనోపాధిని దృష్టిలో ఉంచుకుని గృహ నిర్మాణ విధానాన్ని రూపొందించినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు, నాణ్యమైన సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలు సమర్థంగా అమలవుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. మహిళల ఆర్థిక సాధికారతకు వడ్డీలేని రుణాలు, స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని, ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలకు విద్య, ఉపాధి, కుటుంబ అవసరాల నిర్వహణ మరింత సులభమైందన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పారు. అలాగే పాత ప్రభుత్వ గృహ సముదాయాలపై సమగ్ర సర్వే నిర్వహించి, శిథిలావస్థలో ఉన్న భవనాల పునర్నిర్మాణంపై నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ మాట్లాడుతూ పేదలకు శాశ్వత గృహం కల్పించడం సామాజిక న్యాయానికి ప్రతీక అని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ వివరాల ప్రకారం మొత్తం 361 గృహాలను లబ్ధిదారులకు కేటాయించారు. వాటిలో బండ్లగూడ మండలానికి 187, ఆసిఫ్‌నగర్ మండలానికి 79, నాచారం కాలనీకి 95 గృహాలు పంపిణీ చేశారు. ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.






## బుసిరెడ్డిపల్లిలో CMRF చెక్కుల పంపిణీ

వార్తా వేదిక సూర్య - ( కొల్లాపూర్ )

పాన్గల్ మండలం బుసిరెడ్డిపల్లి గ్రామ లబ్ధిదారులకు CMRF చెక్కులు విడుదలయ్యాయి. శివ చందు 5.37,000, 8 .30,000, ?? 5.40,000, రాజవర్ధన్ గౌడ్ రూ.31,500, శిరీష రూ.24,500, విశ్వ చేతన్ రూ.20,000, సాయి కృష్ణ రూ.14,500, ఉద్విత రూ.12,500 చెక్కులు అందజేశారు. కాంగ్రెస్ సీనియర్ మండల అధ్యక్షుడు వెంకటేశ్ నాయుడు, ×ాఖ ఉస్మాన్, కల్మూరి వెంకటేశ్, పులేందర్ నాయుడు చెక్కులు పంపిణీ చేశారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్విజ్ పోటీలు

వార్తా వేదిక సూర్య - ( కొల్లాపూర్ )



సహకార వారోత్సవాలు-2026లో భాగంగా శనివారం వనపర్తి జిల్లా కేంద్రం సమీపంలోని నర్సింగాయిపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. జిల్లా సహకార అధికారి బి.రాణి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ 20 మంది విద్యార్థులు 4 గ్రూపులుగా పాల్గొన్నారు. విజేతలకు నగదు బహుమతులను జూలై 6 వనపర్తి×ాజూ లో నిర్వహించనున్న ముగింపు వేడుకల్లో అందజేయనున్నట్లు బి రాణి తెలిపారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి

వార్తా వేదిక సూర్య - ( కొల్లాపూర్ )



రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న రూ.9,000 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని ×ాఖ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.పవన్ కుమార్ డిమాండ్ చేశారు. వనపర్తిలో నిర్వహించిన ×ాఖ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలస్యం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, పాఠ్యపుస్తకాలు తక్షణమే అందుబాటులోకి తేవాలని కోరారు.

## నూతన అధ్యక్షులకు మంత్రి సన్మానం

వార్తా వేదిక సూర్య - ( కొల్లాపూర్ )



అమరచింత, ఆత్మకూర్ మండల పట్టణ కాంగ్రెస్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన రథసారథులను రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదివారం హైదరాబాద్లోని మినిస్టర్ క్వార్టర్స్లో ఘనంగా సన్మానించారు. నాగేశ్వర్, రవీందర్ రెడ్డి, ఈర్లదిన్నె శ్రీనివాసులు, రవికాంత్లను అభినందిస్తూ, మండలాల్లో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని మంత్రి సూచించారు. కార్యక్రమంలో గీత కార్పొరేషన్ రాష్ట్ర వైస్ ఛైర్మన్ నాగరాజు గౌడ్ పాల్గొన్నారు.

## ట్రాన్స్ఫార్మర్ దొంగతనం

వార్తా వేదిక సూర్య - ( కొల్లాపూర్ )



పెబ్బేరు మండలం తోమాలపల్లి గ్రామ పంచాయతీకి సంబంధించిన ట్రాన్స్ఫార్మర్ శనివారం రోజు రాత్రి దుండగులు దొంగతనానికి పాల్పడ్డారు. ఆదివారం ఉదయం గుర్తించి పోలీసులకు తోమాలపల్లి సర్పంచ్ గుడిసె అశోక్ కుమార్ లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. చోరీ చేసిన వ్యక్తులను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ట్రాన్స్ ఫార్మర్లోని కాపర్ వైర్ కోసం ఈ చోరీ చేసి ఉంటారని గ్రామస్థులు భావిస్తున్నారు.

## ప్రత్యేక ఓటరు జాబితా సవరణ

వార్తా వేదిక సూర్య - ( కొల్లాపూర్ )



ఎస్ఐఆర్ ప్రక్రియను సజావుగా గడువులోగా పూర్తి చేయాలని వనపర్తి =ఊా సుబ్రహ్మణ్యం అన్నారు. ఆదివారం వనపర్తి లోని పలు వార్డులలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియను పూర్తిచేసి ఓటర్లు నింపిన ఫారాలను నిర్ణీత గడువులోగా తిరిగి స్వీకరించాలని సూచించారు. ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు

## ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా అమలు

వార్తా వేదిక సూర్య - ( కొల్లాపూర్ )



వనపర్తి జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం మండల, పట్టణ అధ్యక్షులతో డీసీసీ అధ్యక్షుడు శివసేనారెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఎన్యూమరేషన్ ప్రక్రియను పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి బూత్ పరిధిలో దీూా-2లు సమన్వయంతో పనిచేస్తూ, అర్హులైన ప్రతి ఓటరుకి ఫారాలు అందేలా చూడాలని సూచించారు

# కోరుట్ల మినీ గూడ్స్ వ్యాన్ ఓనర్స్ కం డ్రైవర్స్ అసోసియేషన్ ఎన్నికలు

### ఎం ఏ రఫీక్ ఏకగ్రీవంగా మూడోసారి అధ్యక్షునిగా ఎన్నిక

కోరుట్ల, జులై 05:(వార్త వేదిక సూర్య )



కోరుట్ల పట్టణంలోని బస్టాండ్ ఏరియా మినీ గూడ్స్ వ్యాన్ ఓనర్స్ కం డ్రైవర్స్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం రోజున వ్యాన్ అడ్డా పూల్ వాగు బ్రిడ్జ్ వద్ద జరిగాయి ఎన్నికల్లో ఎం ఏ రఫీక్ ఎం ఐ ఎం పార్టీ పట్టణ అధ్యక్షులు మూడోసారి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అలాగే ఉపాధ్యక్షులుగా శనగారపు రమేష్ , షేక్ మోహియోద్దీన్ అలియాస్ మున్నా కార్యదర్శిగా, మహమ్మద్ బషీర్ సహాయ కార్యదర్శిగా , కోశాధికారిగా దాసరి రాజశేఖర్ , అలాగే కమిటీ సభ్యులుగా మహమ్మద్ ఆబిద్ పాషా మహమ్మద్ ఫసియోద్దీన్ అబ్దుల్ వహీద్ కె సురేష్ మహమ్మద్ నిహాల్ బాబా మహమ్మద్ ఇక్బాల్ అబ్దుల్ సలీం మహమ్మద్ నాహిద్ మహమ్మద్ ఇమ్రాన్ మహమ్మద్ అక్సర్ అబ్దుల్ ఖదీర్ అర్షద్ ఖాన్ వెంకటేష్ మహమ్మద్ ఇమ్రాన్ మహమ్మద్ మజీద్ అజ్జు పాల వెంకటేశం హలీముద్దీన్ తదితరులు ఉన్నారు ఎన్నికల అనంతరం నూతన కమిటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు కమిటీ సభ్యులకు పూల మాలలు మరియు శాలువాతో సత్కరించి సన్మానించడం వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది అనంతరం ఎంఏ రఫిక్ అధ్యక్షులు మాట్లాడుతూ తనపై నమ్మకం విశ్వాసంతో మూడోసారి అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అసోసియేషన్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు అసోసియేషన్ బలోపేతానికి, అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, అసోసియేషన్ సభ్యులందరూ తన బంధువు మిత్రులని అందరిని కలుపుకొని అసోసియేషన్ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది, అసోసియేషన్ సభ్యులందరూ తమకు ఎదురవుతున్న సమస్యల గురించి తన దృష్టికి తీసుకొని రావాలని ఎలాంటి సమస్య ఉన్న అందరూ కలిసికట్టుగా ఉండి సమస్యల?

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై ప్రజలకు అవగాహన కల్పించాలి: ఎస్. వెంకటేష్



- తప్పుగా దరఖాస్తులు నింపితే ఓటు కోల్పోయే ప్రమాదం
- ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలి

రాజేంద్రనగర్, జులై 05 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని కాటేదాన్ డివిజన్లో కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ పాల్గొని . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ప్రతి ఇరవై సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ప్రత్యేక ప్రక్రియ అని తెలిపారు. దేశవ్యాప్తంగా దశలవారీగా అమలవుతున్న ఈ కార్యక్రమం ప్రస్తుతం తెలంగాణలో కొనసాగుతోందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఈ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ముఖ్యంగా బీఎల్ఓలు, బీఎల్ఏలు సమగ్ర సమాచారం సేకరించి ఓటర్ల జాబితాలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని సూచించారు. రెండువేల రెండు నాటి ఓటర్ల జాబితాను ప్రామాణికంగా తీసుకుంటున్నందున అప్పటి వివరాలు, ప్రస్తుతం ఓటు నమోదు వివరాలను ప్రజలు సంబంధిత అధికారులకు అందించాలని కోరారు. మృతి చెందిన వారి ఓట్లు, నకిలీ ఓట్లు, ఇతర ప్రాంతాలకు మారిన ఓట్ల గుర్తింపులో ఈ ప్రక్రియ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ ప్రక్రియను ప్రత్యక్షంగా, అలాగే అంతర్జాలం ద్వారా పూర్తి చేసుకునే అవకాశం ఉండటంతో ప్రజలు దానిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఇంటికి వెళ్లి రెండు దరఖాస్తు పత్రాలు అందజేస్తున్నప్పటికీ, వాటిని ఎలా నింపాలో తెలియక చాలామంది తప్పుగా నింపుతున్నారని, దీనివల్ల ఓటు కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి ప్రజలకు సరైన మార్గదర్శకాలు అందించి ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని కోరారు. కొంతమంది బీఎల్ఓలు తమ విధులను సక్రమంగా నిర్వహించడం లేదని, ఫోన్లు ఎత్తడం లేదని, పత్రాల పరిశీలనలో నిర్లక్ష్యం కనిపిస్తోందని విమర్శించారు. దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించి సంబంధిత సిబ్బందికి తగిన సూచనలు చేయాలని, విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తున్న బీఎల్ఓలపై తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాఘవరెడ్డి శ్రీకాంత్, వెంకటరమణ గుప్త, కొంపల్లి జగదీష్, కిలారి వెంకటరమణ, ఉప్పల్ శ్రీను, ప్రసన్న, పద్మ, బొంబాయి రవి, సంతు, కురుమప్ప, సంతోష్, శివ, టీవీఎస్ శివ, బీఎల్ఓలు, బీఎల్ఏలు, స్థానిక ప్రజలు, ఓటర్లు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణలో అధికారుల తడబాటు

### రంగంలోకి 'ది సిటిజన్స్ కౌన్సిల్'

- సమగ్ర ఓటరు జాబితా సవరణ 2026లో క్షేత్రస్థాయి సమస్యలు
- ప్రజల దరికి చేరలేకపోతున్న బూత్ లెవల్ అధికారులు
- ఓటర్ల అసంతృప్తిని తొలగించేందుకు స్వచ్ఛంద సేవా బృందం చొరవ



రాజేంద్రనగర్, జులై 05 ( వార్త వేదిక సూర్య ) :

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యాలయ అధికారుల ఆదేశాల మేరకు నార్సింగి మున్సిపల్ సర్కిల్ పరిధిలో చేపట్టిన సమగ్ర ఓటరు జాబితా సవరణ-2026 ప్రక్రియ తీవ్ర ఒడిదొడుకుల మధ్య సాగుతోంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా, పారదర్శకమైన జాబితాను రూపొందించాలని ఉన్నతాధికారులు ఆదేశించినప్పటికీ.. క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. సంబంధిత బూత్ లెవల్ అధికారులు నానా ఇబ్బందులు పడుతూ, వివిధ కారణాల వల్ల ప్రజల దరికి పూర్తిస్థాయిలో చేరలేకపోతున్నారు. దీంతో ఓటర్ల నమోదు, సవరణల కోసం వేచి చూస్తున్న స్థానిక ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో ఓటర్లలో వ్యక్తమవుతున్న అసంతృప్తిని తొలగించేందుకు, అధికారులకు అండగా నిలిచేందుకు 'ది సిటిజన్స్ కౌన్సిల్' స్వచ్ఛందంగా ముందుకు వచ్చింది. ప్రజల సేవార్థం తమ వంతు బాధ్యతగా (ఉడుతా భక్తిగా) ఓటరు జాబితా సవరణ సేవలను తోచిన విధంగా కొంతమేర అందిస్తున్నారు. కౌన్సిల్ ప్రతినిధులు ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, షేక్ ఆరిఫ్ మహమ్మద్, అను కపూర్, దిలీప్ కక్కడ్లు అందరూ కలిసికట్టుగా నార్సింగి మున్సిపల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఓటర్లకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నారు. కొత్త ఓటర్ల నమోదు, తప్పుల సవరణ వంటి అంశాలపై అవగాహన కల్పిస్తూ స్థానికులకు అండగా నిలుస్తున్న ఈ బృందాన్ని పలువురు అభినందిస్తున్నారు.

# ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా అల్కాపూర్లో మహిళల ఆరోగ్య కేంద్రం ప్రారంభం



రాజేంద్రనగర్ జులై 05 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మణికొండ పరిధి నెక్నాంపూర్, అల్కాపూర్ టౌన్షిప్లో మహిళల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ నూతనంగా ఏర్పాటు చేసిన 'హెర్స్పేస్' మహిళల ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ఘనంగా ప్రారంభించారు.మహిళల ఆరోగ్య సమస్యలు, సంతానలేమికి సంబంధించి ఒకేచోట ఆధునిక వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రముఖ గైనకాలజిస్టులు డాక్టర్ కె. మాధవీ లత, డాక్టర్ ఉమా మహేశ్వరి కాసిరెడ్డి ఆధ్వర్యంలో ఈ కేంద్రం సేవలు అందించనుంది..ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని, నాణ్యమైన వైద్య సేవలను ప్రజలకు చేరువ చేసే ఇటువంటి కేంద్రాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని అన్నారు. కార్యక్రమంలో వైద్యులు, స్థానిక ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.



## 20 వేల కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేయాలి

వార్తా వేదిక సూర్య - ( కొల్లాపూర్ )

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 20వేల కానిస్టేబుల్ ఉద్యోగాలను భర్తీ చేయాలని ×ా×ఖీ జిల్లా అధ్యక్షుడు ఎత్తం మహేష్ డిమాండ్ చేశారు. చిన్నంబావి మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేవలం 5వేల పోస్టులు ఇవ్వడం సరికాదన్నారు. జీవో 48ని రద్దు చేయాలన్నారు. అనంతరం చిన్నంబావి మండల నూతన ×ా×ఖీ అధ్యక్షుడిగా మోహన్, కార్యదర్శిగా పరమేష్, ఉపాధ్యక్షుడిగా శ్రీరాములు, భరత్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## కొత్తపేటలో భావన ఋషి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ వార్షిక సర్వసభ్య సమావేశం

సికింద్రాబాద్, జులై 05(వార్త వేదిక సూర్య)




కొత్తపేటలోని భావన ఋషి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఈ రోజు వార్షిక సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించారు. బ్యాంక్ ఛైర్మన్ వొడ్నాల శ్రీహరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బ్యాంక్ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం, భవిష్యత్ కార్యాచరణ తదితర పలు ముఖ్య అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా బ్యాంక్ పురోగతికి సభ్యుల సహకారం ఎంతో అవసరమని ఛైర్మన్ పేర్కొన్నారు. సంస్థను మరింత బలోపేతం చేసి సభ్యులకు మెరుగైన సేవలు అందించే దిశగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ఎస్. శ్రీకాంత్, డైరెక్టర్లు రాపోలు రవీంద్రనాథ్, గిని దామోదర్, ఆర్.బి. రుషి, వైస్ ఛైర్మన్ రవి ప్రకాష్, అలాగే ఎం. నారాయణ, రామ్ నర్సయ్య, జి. నాగసాకి, గిని శ్రీలత, గర్దాస్ బాలయ్య తదితరులు పాల్గొన్నారు. సభ విజయవంతంగా ముగియగా, బ్యాంక్ అభివృద్ధికి సభ్యులందరూ ఐక్యంగా ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు.

## పోచమ్మ తల్లి విగ్రహ పునఃప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు


కుత్బుల్లాపూర్ జూలై 05 (వార్త వేదిక సూర్య)



అనంతరం కూన శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూ, శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ పునఃప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, భక్తి భావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ గారికి శాలువ తో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ప్రవీణ్ గుప్తా మరియు సభ్యులు ప్రవీణ్ గౌడ్,అరుణ్ రెడ్డి, మల్లేష్ గౌడ్, రాములు, అరవింద్,సిద్ధులు, వాసు,శ్రీకాంత్ రెడ్డి,నరసింహ గౌడ్, వెంకటేష్, గణేష్, బాలు, అప్పల శీను,లక్ష్మణ్, శ్రీనివాస్, వెంకట్, భాగ్యలక్ష్మి మరియు స్థానిక నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

## ఘనంగా కనకమామిడి స్వామి గౌడ్ జన్మదిన వేడుకలు

రాజేంద్రనగర్, జులై 05 ( వార్త వేదిక సూర్య ) :



తెలంగాణ మాజీ శాసనమండలి చైర్మన్ కనకమామిడి స్వామి గౌడ్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో నింపుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండే నాయకుడిగా కనకమామిడి స్వామి గౌడ్ ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. శాసనమండలి చైర్మన్గా ప్రజాస్వామ్య విలువలను పరిరక్షిస్తూ సభ గౌరవాన్ని మరింత పెంచారని కొనియాడారు. సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా ఆయన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఆయన ప్రజాసేవ మరింత విస్తరించాలని, మంచి ఆరోగ్యం, దీర్ఘాయుష్షుతో ప్రజలకు మార్గదర్శకుడిగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడ్లకాడి సూర్యం, పోయిల జీవన్ దాస్, గోల్కొండ లేవి రాజ్, చంద్రశేఖర్, అనిల్ కుమార్, నాని, డేవిడ్, జనార్దన్, గౌతమ్, హరీష్, నరేష్ తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సోమవారం
06, జులై 2026
సంపుటి : 2 సంచిక : 47
Follow:

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలి

## అక్కెం రాఘవేందర్ యాదవ్



**రాజేంద్రనగర్, జులై 05 ( వార్త వేదిక సూర్య ) :**
తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యాలయం చేపట్టిన సమగ్ర ఓటరు జాబితా సవరణ--2026 ప్రక్రియ పారదర్శకంగా సాగి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలనే లక్ష్యంతో కొనసాగు తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు అక్కెం రాఘవేందర్ యాదవ్ పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో ఎన్యూమరేషన్ ఫారమ్‌ను మొబైల్ లేదా కంప్యూటర్ ద్వారా నింపే అవకాశం కల్పించినప్పటికీ, సాంకేతిక అవగాహన లేకపోవడంతో అనేక మంది ఓటర్లు దరఖాస్తు పూర్తి చేయలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మరోవైపు ప్రస్తుతం ఓటరు జాబితాలో ఉన్నవారికే ఆఫ్‌లైన్ ఫారమ్‌లు అందించడం వల్ల కొత్తగా ఓటరుగా నమోదు కావాలనుకునే అర్హులు అయోమయంలో ఉన్నారని చెప్పారు. బూత్ లెవల్ అధికారులు యాప్ ఆధారంగా ఓటర్ల చిరునామాలు, ఫోన్ నంబర్లు, ఫోటోలు గుర్తించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి నిర్దేశించిన గడువు కూడా సమీపిస్తోందని పేర్కొన్నారు. దీంతో కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియపై ప్రజల్లో ఆందోళన నెలకొందని అన్నారు. ఈ సమస్యలకు పరిష్కారంగా బూత్ వారీగా కాకుండా బస్తీలు, కాలనీల వారీగా ప్రత్యేక నమోదు కార్యక్రమాలు నిర్వహించి, పాత--కొత్త అనే తేడా లేకుండా స్థానికంగా నివసిస్తున్న అర్హులందరి పేర్లను నమోదు చేసేలా బూత్ లెవల్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని అక్కెం రాఘవేందర్ యాదవ్ అధికారులను కోరారు. ప్రజల ఓటు హక్కు పరిరక్షణకు అధికారులు మరింత సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## ఊర్కొండ మండల రిపోర్టర్‌ను పరామర్శించిన మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి

**మహబూబ్ నగర్ జులై 5 ( వార్తా వేదిక సూర్య ) :**
ఊర్కొండ మండల పరిధిలోని బొమ్మరాశిపల్లి గ్రామానికి చెందిన ఊర్కొండ మండల రిపోర్టర్ అల్వాల మహేష్ ను హైదరాబాద్ మలక్ పేట యశోద ఆసుపత్రికి మాజీ మంత్రివర్యులు డా.సి.లక్ష్మారెడ్డి స్వయంగా వెళ్లి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకోవడం జరిగింది. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను సూచించడం జరిగిందివారి వెంట బిఆర్ఎస్ పార్టీ బొమ్మరాశి పల్లి మాజీ సర్పంచ్ మండల వెంకటేష్ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఊర్కొండ మండల అధ్యక్షులు ఎండీ అక్బర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి నమస్తే తెలంగాణ రిపోర్టర్ వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదానికి గురైన విష్ణును పరామర్శించిన కొంగలి శ్రీకాంత్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గం మెంబెర్ ఎస్సీ మోర్చా

**మహబూబ్ నగర్ జులై 5 ( వార్తా వేదిక సూర్య ) :**



జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 26వ వార్డుకు చెందిన పొట్టలి విష్ణు ఇటీవల ప్రమాదవశాత్తు కాలు విరగడంతో (లెగ్ ఫ్రాక్చర్) ప్రస్తుతం ఇంట్లోనే ఉంటూ చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న కొంగలి శ్రీకాంత్ ఆదివారం విష్ణు నివాసానికి స్వయంగా వెళ్లారు.కట్టుతో మంచంపై విశ్రాంతి తీసుకుంటున్న విష్ణును పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని మరియు వైద్య చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఎలాంటి ఆందోళన చెందవద్దని, త్వరలోనే పూర్తి ఆరోగ్యంతో కోలుకుంటారని ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో కొంగలి శ్రీకాంత్‌తో పాటు పలువురు స్థానిక నాయకులు బీజేపీ నాయకులు విష్ణు బీజేపీ రాజు శ్రీనివాసులు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సనాతన భక్తి సేవ కార్యక్రమాలు చేపట్టాలి

**మహబూబ్ నగర్ జిల్లా జులై 5 ( వార్తా వేదిక సూర్య ) :**



మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జనార్దన్ గురువు ఆధ్వర్యంలో సనాతన ధర్మం రక్షకులు హిందూ సమాజ సేవకులు ముఖ్యుల సమావేశం ఏర్పాటు చేసారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్రహ్మాండ్ సనాతన సంఘ్ వ్యవస్థాపకులు మరియు ప్రధాన సేవకులు శివ మరియు ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.బ్రహ్మాండ సనాతన సంఘ్ జిల్లా ప్రధాన సేవకులుగా జనార్దన్ గురూజీ ని మరియు జిల్లా ప్రధాన సహాయక సేవకులుగా గీనురాల సత్యం ని నియమించడం జరిగింది.

జనార్దన్ గురువు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మండల కమిటీలు,నియోజకవర్గా కమిటీలు నిర్మించి భక్తి,సేవ కార్యక్రమాలు చేపట్టాలని అందుకు ప్రతి ఒక్కరి సహకారంతో ఐక్యతగా ఏకం కావాలని సూచించారు.

ముఖ్య అతిథిగా హాజరైన శివ మాట్లాడుతూ హిందూ సమాజం సనాతన ధర్మాన్ని కాపాడాలని భక్తిశ్రద్ధలతో బాధ్యత గా క్షేత్రస్థాయి నిర్మాణం చేపట్టాలని భగవంతుడు, భక్తి ప్రతి ఒక్కరి సొంతం మని అన్నారు.కులమతాలకు అతీతంగా బ్రహ్మాండ సనాతన సంఘ్ నిర్మాణం జరగాలని అన్నారు.

# బాబుల్ రెడ్డి నగర్ నుంచి తిరుపతి వరకు మహా సైకిల్ యాత్ర విజయవంతం

## శ్రీవారి దర్శనం అనంతరం హైదరాబాద్‌కు బయలుదేరిన రమేష్ రెడ్డి



**రాజేంద్రనగర్, జులై 05 ( వార్త వేదిక సూర్య ) :**
హైదరాబాద్‌లోని బాబుల్ రెడ్డి నగర్ నుంచి తిరుపతి వరకు సుమారు వందల కిలోమీటర్ల మహా సైకిల్ యాత్రను రమేష్ రెడ్డి విజయవంతంగా పూర్తి చేశారు. అనంతరం తిరుమలలో శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు తీసుకుని హైదరాబాద్‌కు బయలుదేరారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ, లక్ష్యం ఉంటే దూరం అడ్డంకి కాదు.. సంకల్పం ఉంటే అసాధ్యం అనేది ఉండదు. శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటే ఎలాంటి సవాళ్లనైనా అధిగమించవచ్చు. ఈ సైకిల్ యాత్ర నాకు జీవితంలో మరింత ఆత్మవిశ్వాసాన్ని, క్రమశిక్షణను, సహనాన్ని నేర్పింది. యువత మొబైల్ ఫోన్లకే పరిమితం కాకుండా ఆరోగ్యంపై దృష్టి పెట్టి సైక్లింగ్, వ్యాయామం వంటి అలవాట్లను పెంపొందించుకోవాలి. ప్రతి రోజు ఒక చిన్న అడుగు వేస్తే, ఒక రోజు గొప్ప విజయాన్ని సాధించవచ్చు. మనపై మనకు నమ్మకం ఉంటే ఏ లక్ష్యమైనా చేరుకోవచ్చు. అని అన్నారు. ఈ యాత్ర విజయవంతం కావడానికి సహకరించిన కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రమేష్ రెడ్డి చేసిన ఈ మహా సైకిల్ యాత్ర యువతలో ఆరోగ్య చైతన్యం, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, పట్టుదలను పెంపొందించే స్ఫూర్తిదాయక సందేశంగా నిలిచింది.

# ఓటు హక్కు పరిరక్షణే ప్రజాస్వామ్యానికి బలం



బిఆర్ఎస్ నాయకురాలు - మురారి స్మితా కోటేష్ గౌడ్

**సికింద్రాబాద్, జులై 05(వార్త వేదిక సూర్య)**
ఓటు హక్కు పరిరక్షణే ప్రజాస్వామ్యానికి బలమని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ మహిళ నాయకురాలు మురారి స్మితా కోటేష్ గౌడ్ అన్నారు. ఆదివారం మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు తార్నాక డివిజన్ పలు ప్రాంతాల్లో బిఎల్ఓ అఖిల తో కలిసి పర్యటించి ఇంటి ఇంటికి తిరుగుతూ ఎస్ఐఆర్ పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ప్రతి అర్హులైన పౌరుడు ఓటరుగా నమోదు కావడం, ఓటరు జాబితాలో తన వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవడం ప్రజాస్వామ్య బలోపేతానికి ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా తెలిపారు. ప్రజలు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటరు వివరాలను తప్పకుండా ధృవీకరించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# వివాహా మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జాలే నరసింహారెడ్డి

**దేవరకొండ జులై 5 (వార్తా వేదిక సూర్య):-**
ఆదివారం రోజున చందంపేట మండలంలోని రేకులగడ్డ గ్రామానికి చెందిన ఎలుక సావిత్రీ శ్రీనయ్య గౌడ్ గార్ల కుమార్తె మరియు కంబాలపల్లి గ్రామానికి చెందిన సురకారపు బక్కమ్మ వెంకటేశ్వర్లు గార్ల కుమారుడు (అఖిల శ్రీను గౌడ్)ల పోలేపల్లి క్రాస్ రోడ్డు లోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్లో జరిగిన వివాహా మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన పిసిసి సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పార్వతీ చందు నాయక్, ఇప్ప తిరుపతి రెడ్డి, బందెల



తిరుపతయ్య, సర్పంచ్ జలంధర్, ఉప సర్పంచ్ శేఖర్, వెంకులు, శ్రీను, అంజి, మరియు తదితరులు పాల్గొన్నారు

# దేవరకొండ నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ని కలిసిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్




**దేవరకొండ జులై 5 (వార్తా వేదిక సూర్య):-**
హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి శ్రీ బట్టి విక్రమార్క గారిని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కలిశారు.ఈ సందర్భంగా "దేవరకొండ నియోజకవర్గంలో విద్యుత్ సరఫరా, విద్యుత్ మౌలిక సదుపాయాల బలోపేతం, పెండింగ్‌లో ఉన్న విద్యుత్ సంబంధిత పనులు, కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, లైన్ల విస్తరణతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న ఇతర ప్రధాన సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడంతో పాటు అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే బాలు నాయక్ విజ్ఞప్తి చేశారు.



సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రథమ కర్తవ్యమని, దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తెలిపారు.



## రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన వనంపల్లి జైపాల్ రెడ్డికి ఘన సన్మానం

**రాజేంద్రనగర్, జులై 05 (వార్త వేదిక సూర్య ) :**
తెలంగాణ మున్సిపల్ స్టాఫ్ ఽ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర మున్సిపల్ సంఘం 4వ మహాసభల్లో రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ ప్రాంతానికి చెందిన కామ్రేడ్ వనంపల్లి జైపాల్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడం పట్ల స్థానిక నాయకులు, ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డైరీ ఫారం చౌరస్తాలోని ఐబీ ప్యాలెస్‌లో జైపాల్ రెడ్డికి శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఆయన మరింత సమర్థంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ సర్కిల్ శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్లు (ఎస్ఎఫ్ఏ) కె. అనిల్, వి. రాజు, బి. ఎల్లప్ప, జె. జగదీష్, బాబు తదితరులు పాల్గొని జైపాల్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

## విద్యా సేవే నిజమైన సామాజిక సేవ

### సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు - మంద జగన్

**సికింద్రాబాద్, జులై 05(వార్త వేదిక సూర్య)**
విద్యా సేవే నిజమైన సామాజిక సేవ అని సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు మంద జగన్ అన్నారు. ఆదివారం నియోజకవర్గ పరిధిలోని పద్మారావు నగర్ లైఫ్ లిఫ్ట్ సొసైటీ ఆధ్వర్యంలో 100 మంది నిరుపేద విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ, విద్యే సమాజ అభివృద్ధికి బలమైన పునాది అని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ విద్యార్థి చదువుకు దూరం కాకూడదని, సమాజంలోని ప్రతి ఒక్కరూ విద్యా సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. లైఫ్ లిఫ్ట్ సొసైటీ చేపడుతున్న సేవా కార్యక్రమాలను ఆయన అభినందించారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు మాట్లాడుతూ, "మానవత్వం కోసం మానవత్వం – ప్రతి జీవితానికి అండగా" అనే లక్ష్యంతో లైఫ్ లిఫ్ట్ సొసైటీ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. విద్యా ప్రోత్సాహం, సామాజిక బాధ్యత, నిరుపేదలకు సహాయం వంటి కార్యక్రమాల ద్వారా సమాజానికి మరింత చేరువ కావడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లైఫ్ లిఫ్ట్ సొసైటీ సభ్యులు, సామాజిక కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.






## వేముల గ్రామంలో గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి వర్యులు డాక్టర్ సి.లక్ష్మారెడ్డి

**మహబూబ్ నగర్ జులై 5 ) వార్తా వేదిక సూర్య ) :**



వేముల గ్రామంలో బిఆర్ స్ పార్టీ యువనాయకుడు నరేష్ ముదిరాజ్ నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి వర్యులు డాక్టర్ సి. లక్ష్మారెడ్డి, కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ నాగమ్మ ఆంజనేయులు మాజీ ఎంపీపీ బరిగెల సుదర్శన్, సోషల్ మీడియా అధ్యక్షులు భీమ్ రాజ్, శ్రీశైలం యాదవ్, ఇమ్ము, నాగిరెడ్డి,శ్యామ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక సాయం అందించిన చించోడ్ అభిమన్యు రెడ్డి

**మహబూబ్ నగర్ జులై 5 ( వార్తా వేదిక సూర్య ) :**



రాజాపూర్ మండల పరిధిలోని ముదిరెడ్డిపల్లి గ్రామపంచాయతీకు చెందిన కోడిగంటి రాములు కూతురు అంకిత వివాహానికి 10,000/- రూపాయల ఆర్థిక సహాయం అందించిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దేవోళ్ల శేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ నర్సింహులు, మొల్గర నారాయణ గౌడ్, కృష్ణయ్య గౌడ్, రాఘవేందర్ గౌడ్, వడ్డే రవి, గణేష్, చెన్నయ్య, బురన్, నరసింహులు గౌడ్, లక్ష్మయ్య గ్రామస్తులు మరియు బీఆర్ఎస్ నాయకులు, యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ఘోర రోడ్డు ప్రమాదం

**నలుగురు మృతి, ఒకరికి తీవ్ర గాయాలు**

**ఘటనాస్థలిని పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

నల్గొండ టౌన్ జులై 5 వార్త వేదిక సూర్య

నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందగా, మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. హైదరాబాద్ వైపు ప్రయాణిస్తున్న వెర్నా కారు నంబర్: ూా-09-జ=-0010 ను వెనుక నుంచి వస్తున్న అర్షియా ట్రావెల్స్ బస్సు నంబర్: ాణ-18-ూ-6786 ఢీకొనడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న కట్ట శ్రీకర్ ప్రసాద్ (62), ఫిల్మ్ ఎడిటర్, హైదరాబాద్, మాలిరెడ్డి విజయలక్ష్మి (40), గృహిణి, మాలిరెడ్డి శ్రియా (17), 9వ తరగతి విద్యార్థిని, మాలిరెడ్డి ప్రభవ్ (12), 7వ తరగతి విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందారు. అదే కారులో ప్రయాణిస్తున్న మాలిరెడ్డి వీర వెంకట నాగ వరప్రసాద్ బాబు (45), బ్యాంక్ మేనేజర్ తీవ్రంగా గాయపడగా, వెంటనే సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రమాదానికి సంబంధించిన ఆధారాలను సేకరించారు. ఘటనాస్థలిని జిల్లా ఎస్పీ



శరత్ చంద్ర పవార్ సందర్శించి పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ చేపట్టాలని స్థానిక సీఐతో పాటు సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. పూర్తి వివరాలతో నివేదికను తక్షణమే సమర్పించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ మరియు సురక్షిత దూరం పాటించకపోవడం వంటి కారణాలు ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడుపుతూ, అప్రమత్తంగా ప్రయాణించి విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



## తిప్పర్తి మండలం ఖాజీరామారంలో తీవ్ర విషాదం

నల్గొండ టౌన్ జులై 5 వార్త వేదిక సూర్య

చేపలు పట్టేందుకు వెళ్లి బావిలో పడి ఇద్దరు బాలురు మణి భార్గవ్, వినయ్ మృతి గాలాలతో చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తు బావిలో పడిపోయిన బాలురు గమనించి రక్షించేందుకు స్థానికుల విఫలయత్నం ఎస్సై శంకర్ ఆధ్వర్యంలో రెస్క్యూ ఆపరేషన్ రాత్రి రెండు గంటల సమయంలో మృతదేహాల గుర్తింపు బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి తరలింపు.

## ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణం పూర్తి చేయాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం**



గట్టుప్పల.జులై5.వార్త వేదిక సూర్య:

గట్టుప్పల మండల కేంద్రం లో ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. ఆదివారం గట్టుప్పల మండల కేంద్రంలో సిపిఎం గట్టుప్పల మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై సిపిఎం బృందం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2022లో ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణ పనులు ప్రారంభించగా నేటికి నాలుగు సంవత్సరాలు దాటిన ఈ భవనాన్ని పూర్తి చేయలేదన్నారు. మండల పరిధిలోని గ్రామాలలో ప్రాథమిక పాఠశాలల కు తరగతి గదులు వంటగదులు, ప్రహరీ గోడలు, ఏర్పాటు చేయాలన్నారు. ఖాళీగా ఉన్న విద్యాశాఖ పోస్టులను భర్తీ చేసి ఎంఈఓ కార్యాలయం ఏర్పాటు చేసి ఎమ్మెల్యే చొరవ తీసుకొని ఈ సమస్యను పరిష్కరించాలన్నారు. అసంపూర్తిగా ఉన్న భవనాన్ని వెంటనే పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులో కి తీసుకరవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి మల్లేశం, చాపల మారయ్య, మండల నాయకులు కర్నాటి సుధాకర్, కర్నాటి వెంకటేశం, ముసుకు బుచ్చిరెడ్డి, ఎండి రబ్బాని తదితరులు పాల్గొన్నారు.

## విషాద సమయంలోనూ మానవతా నిర్ణయం

**-ఇద్దరు చిన్నారుల నేత్రదానం**

నల్లగొండ బ్యూరో, జులై 5 (వార్తా వేదిక సూర్య )



నల్గొండ జిల్లా, తిప్పర్తి మండలం, ఖాజీరామారం గ్రామానికి చెందిన బోల్గూరి వినయ్ (లక్కీ) (9 సంవత్సరాలు) తండ్రి: బోల్గూరి నరేష్ , బొంగరాల మనీ భార్గవ్ (14 సంవత్సరాలు) తండ్రి: బొంగరాల శంకర్. ఇద్దరు చిన్నారులు దురదృష్టవశాత్తు బావిలో పడి మృతి చెందారు. ఈ విషాద సంఘటనతో గ్రామమంతా శోకసంద్రంలో మునిగిపోయింది. చిన్న వయసులోనే ఇద్దరు బాలురను కోల్పోవడంతో వారి కుటుంబ సభ్యుల బాధ వర్ణనాతీతంగా మారింది. అయితే గ్రామ సర్పంచ్ సైదులు, మాజీ ఉపసర్పంచ్ కిరణ్ సహకారంతో, అత్యంత దుఃఖ సమయంలో కూడా మానవతా దృక్పథంతో స్పందించిన కుటుంబ సభ్యులు ఇద్దరు చిన్నారుల నేత్రదానానికి అంగీకరించారు. దీంతో నేడు మధ్యాహ్నం 1.00 గంటలకు నల్గొండ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ ఐ డొనేషన్ సెంటర్ టెక్నీషియన్ బచ్చలకూర జానీ, కోఆర్డినేటర్ చంద్రశేఖర్ చిరునోముల ఆధ్వర్యంలో నేత్రదాన సేకరణ జరిగింది. ఈ సందర్భంగా ఐ డొనేషన్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ డా. హరనాథ్ కడిమి మాట్లాడుతూ, ఈ ఇద్దరు చిన్నారుల నేత్రదానం ద్వారా కార్నియల్ అంధులకు దృష్టి ప్రసాదించే అవకాశం ఉందన్నారు. ఇప్పటివరకు తమ ఐ డొనేషన్ సెంటర్ ద్వారా 418 మంది దాతల నుండి 836 కార్నియాలను సేకరించి, అనేక మంది కార్నియల్ అంధులకు కంటి చూపును అందించే అవకాశం కల్పించామని తెలిపారు.

నేత్రదానంపై మరింత సమాచారం కోసం కోఆర్డినేటర్ చంద్రశేఖర్ చిరునోములను 9948143299 లేదా 9666243657 నంబర్లలో సంప్రదించాలని ఐ డొనేషన్ సెంటర్ మేనేజర్ డా. పుల్లారావు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సైదులు, మాజీ ఉపసర్పంచ్ కిరణ్, డా. హరనాథ్ కడిమి, డా. పుల్లారావు, డా. ప్రనూష, డా. నితీష్, డా. సురేష్ కుమార్, కక్కిరేణి శ్రీనివాస్, కోట సరిత, శైలజ భాస్కర్ ఏచూరి, చంద్రశేఖర్ చిరునోముల తదితరులు చిన్నారుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారి మానవతా నిర్ణయానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతిభ కనబరిచిన కరాటే , మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులకి ప్రశంసలు




నల్గొండ టౌన్ జులై 5 వార్త వేదిక సూర్య

నల్గొండ పట్టణంలోని స్థానిక 34వ డివిజన్ వెంకటేశ్వర కాలనీలో ఆదివారం కరాటే శిక్షణ పొందిన విద్యార్థులకు బెల్ట్ ప్రదానోత్సవం, సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ స్థాయిల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, కరాటే వంటి యుద్ధకళలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంధైర్యం ఆత్మరక్షణ నైపుణ్యాలను పెంపొందిస్తాయని అన్నారునేటి పరిస్థితుల్లో ప్రతి విద్యార్థి, ముఖ్యంగా బాలికలు, ఆత్మరక్షణ విద్యను తప్పనిసరిగా నేర్చుకోవాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసానికి కూడా ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఉత్సాహవంతమైన ప్రతిభావంతులైన విద్యార్థులు దేశ ఖ్యాతిని ప్రపంచ స్థాయిలో నిలబెట్టేందుకు కూడా ఉపయోగపడతాయని తెలియజేశారు. ఈ సందర్భంగా ా ×




వీరబాబు మాట్లాడుతూ పిల్లలకి చదువుతో పాటు వ్యక్తిగత క్రమశిక్షణ కూడా పెంచే ఇటువంటి క్రీడలను నేర్చుకునేలా ప్రోత్సహించాలని చెబుతూ కరాటే లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, వారికి శిక్షణ అందిస్తున్న కోచ్‌లను అభినందిస్తూ భవిష్యత్తులో జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా నాగార్జున కరాటే అకాడమీ మాస్టర్ నాగార్జున మాట్లాడుతూ పిల్లలకి చిన్న వయసు నుంచే తల్లిదండ్రులు ఆత్మరక్షణ మార్షల్ ఆర్ట్స్ వంటి శిక్షణ కార్యక్రమాలలో చేర్పించడానికి ఉత్సాహం చూపించాలని విద్యతోపాటు ఆత్మ రక్షణ విద్యలు కూడా చాలా ముఖ్యమైనదని చెప్పారు విద్యార్థులకి ఏకాగ్రత కాన్ఫిడెన్స్ పెరుగుతుందని తెలిపారు తల్లిదండ్రులు తమ పిల్లలను ఇటు వంటి క్రీడలలో పాల్గొనే విధంగా ప్రోత్స హించాలని కోరారు ఈ కార్యక్రమంలో కరాటే శిక్షకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, కాలనీ ప్రజలు, క్రీడాభిమానులు పాల్గొని విజేతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ కరాటే సెక్రెటరీ నిరసన మెట్ల నాగార్జున , వైస్ ప్రెసిడెంట్ సోములు, కుశాల్ ,రాము , వెంకట్, అవినాష్, స్వాతి, పావని, రేణుక, వివేక్ రెడ్డి పాల్గొన్నారు.

## యువ కార్మికుల హక్కులకు సంఘటిత పోరాటమే ఆయుధం




**యంగ్ వర్కర్ స్టీరింగ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ పి.శ్రీకాంత్**

నల్లగొండ బ్యూరో, జులై 5 (వార్తా వేదిక సూర్య )

సంఘటిత,అసంఘటిత రంగంలో పనిచేస్తున్న యువ కార్మికులకు కనీస వేతనాలు, సామాజిక భద్రత, ఉద్యోగ రక్షణ హక్కులు దక్కాలంటే సంఘటిత పోరాటాలే ప్రధాన ఆయుధమని తెలంగాణ యంగ్ వర్కర్స్ కన్వీనర్, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ పిలుపునిచ్చారు. ఆదివారం సిఐటియు జిల్లా కమిటీ అనుబంధ రంగాల్లో పనిచేస్తున్న యంగ్ వర్కర్స్ జిల్లా సదస్సు సిఐటియు జిల్లా కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షుడు చిన్నపాక లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. ప్రయివేటీకరణ, కాంట్రాక్టీకరణ విధానాల కారణంగా యువ కార్మికులు తీవ్ర దోపిడీకి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలోని అసంఘటిత రంగ యువతలో అత్యధిక మందికి కనీస వేతనాలు,ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సామాజిక భద్రతా సౌకర్యాలు అందడం లేదన్నారు. ఉద్యోగ భద్రత లేకపోవడం, పని గంటల పెంపు, తక్కువ వేతనాల సమస్యలపై యువత సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కార్మిక చట్టాలపై అవగాహన పెంపొందించుకొని హక్కుల సాధన కోసం ఉద్యమాల్లో చురుకుగా పాల్గొనాలని యువతకు పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం మాట్లాడుతూ.. అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారానికి బలమైన కార్మిక ఉద్యమాల నిర్మాణం అవసరమని స్పష్టం చేశారు. నిరుద్యోగ యువత భవిష్యత్తుకు సవాల్ గా మారిందని అన్నారు. నిరుద్యోగం, అస్థిర ఉద్యోగాలు యువత భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నాయని అన్నారు. కార్మిక చట్టాల అమలులో నిర్లక్ష్యం కారణంగా అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు మరింత తీవ్రమవుతున్నాయని పేర్కొన్నారు.

యువత కార్మిక సంఘాల్లో చేరి హక్కుల సాధన కోసం ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం జిల్లా స్టీరింగ్ కన్వీనింగ్ కమిటీ 15 మందితో ప్రకటించారు. జిల్లా కన్వీనర్ గా చిన్న పాక లక్ష్మీనారాయణ కో కన్వీనర్లుగా ఎం. రవి నాయక్, భీమ గాని గణేష్ మరోమండి 12 మంది సభ్యులను ప్రకటించారు. ఈ సదస్సులో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు పోలే సత్యనారాయణ, భీమ గాని గణేష్, బండారి మధు, గంజి రాజేష్, ఏర్పుల శ్రావణ్, జి.కొండల్, టి. రాజు, పోగల శశిధర్, ఏ. నరేష్, భాగ్యరాణి పాల్గొన్నారు.

## నిత్య వ్యాయామమే సంపూర్ణ ఆరోగ్యానికి మార్గం

**తన వ్యవసాయ బావిలో గంటపాటు ఈత కొట్టిన మంత్రి జూపల్లి**

హైదరాబాద్ జూలై 5 ( వార్తా వేదిక సూర్య )

ఆరోగ్యమే నిజమైన సంపద అని చెబుతూ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివారం తన ఫిట్‌నెస్‌పై ఉన్న మక్కువను మరోసారి చాటుకున్నారు. కొల్లాపూర్ శివారులోని తన వ్యవసాయ క్షేత్రంలోని బావిలో గంటపాటు ఈత కొట్టి నిత్య వ్యాయామం ప్రాముఖ్యతను ఆచరణలో చూపించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మనిషి జీవితంలో సంపాదించే ఆస్తుల కంటే ఆరోగ్యమే అత్యంత విలువైన పెట్టుబడి అని పేర్కొన్నారు. వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ కనీసం గంటసేపు యోగ, ధ్యానం, నడక, జాగింగ్, పరుగులు లేదా



ఈత వంటి వ్యాయామాన్ని దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. వ్యాయామం శారీరక దారుఢ్యాన్ని పెంపొందించడమే కాకుండా మానసిక ఒత్తిడిని తగ్గించి ఉల్లాసాన్ని అందిస్తుందని మంత్రి తెలిపారు. క్రమం తప్పకుండా శారీరక శ్రమ చేయడం వల్ల దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని చెప్పారు.

యువత నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యం ఇవ్వాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకున్నప్పుడే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు.

## అందుబాటులో లేని హాస్టల్ వార్డెన్లపై చర్యలు తీసుకోవాలి

**- ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతున్న హాస్టల్ వార్డెన్లు**

**- నిబంధనలు పాటించని వార్డెన్లపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**- బీఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ**

దేవరకొండ జూలై 5 (వార్త వేదిక సూర్య ):-



దేవరకొండ నియోజకవర్గంలో విద్యార్థులకు అందుబాటులో లేకుండా విధులు నిర్వర్తిస్తున్న హాస్టల్ వార్డెన్లపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం దేవరకొండ పట్టణంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థుల సంక్షేమాన్ని పక్కనపెట్టి కొందరు వార్డెన్లు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. హాస్టళ్లలో వార్డెన్లు అందుబాటులో లేకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, మార్గదర్శకాలను పాటించని వార్డెన్లపై విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన వసతి, భద్రత, అవసరమైన సౌకర్యాలు కల్పించేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని బొడ్డుపల్లి కృష్ణ కోరారు

## నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ సభ్యులు పి ఏసిఎస్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి

దేవరకొండ జూలై 5 (వార్తా వేదిక సూర్య ):-



కొండమల్లేపల్లి మండల పరిధిలోని చింతకుంట్ల గ్రామానికి చెందిన కాలాగోని కాశయ్య గౌడ్ కుమార్తె హారిక మరియు కిరణ్ గౌడ్‌ల వివాహము వందనాపురం గేట్ ముగుతాల యాదయ్య గార్డెన్ లో జరిగిన వివాహం వేడుకకు హాజరైన టీపీసీసీ సభ్యులు, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వధూవరులు ఆనందంగా, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు దాంపత్య జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చింతకుంట్ల మాజీ సర్పంచ్ శవ్వ యాదమ్మ వెంకటయ్య, ఏడుపుల శ్రీనయ్య, శవ్వ ఆంజనేయులు, విజయ్, బుచ్చయ్య, శవ్వ వెంకటయ్య, మధర్, ఎదుల ఎల్లయ్య, పంది నగేష్, కాలాగోని శివ తదితరులు పాల్గొన్నారు

## నల్గొండలో అరుదైన దవడ ఎముక ఇంప్లాంట్ శస్త్రచికిత్స విజయవంతం

నల్లగొండ బ్యూరో, జులై 5 (వార్తా వేదిక సూర్య )



నల్గొండ పట్టణంలోని డీవీకే రోడ్డులో ఉన్న శ్రీ సత్య డెంటల్ అండ్ అనుశ్రీ మెడికల్ హాస్పిటల్‌లో అరుదైన దవడ ఎముక (చెంప ఎముక ఆధారిత) ఇంప్లాంట్ శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారు. ఈ క్లిష్టమైన శస్త్రచికిత్సను డాక్టర్ అరవింద్ నేతృత్వంలోని వైద్య బృందం విజయవంతంగా పూర్తి చేసింది. సంబంధిత రోగి గతంలో అనేక ఆసుపత్రులను సంప్రదించినప్పటికీ, ఈ తరహా శస్త్రచికిత్స చేయడం సాధ్యం కాదని పలువురు వైద్యులు సూచించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అనంతరం శ్రీ సత్య డెంటల్ అండ్ అనుశ్రీ మెడికల్ హాస్పిటల్‌ను ఆశ్రయించగా, వైద్యులు అవసరమైన పరీక్షలు నిర్వహించి చెంప ఎముక ఆధారంగా ప్రత్యేక ఇంప్లాంట్లను అమర్చి విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్ మాట్లాడుతూ, ఇలాంటి క్లిష్టమైన కేసుల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం,నిపుణుల అనుభవం, ఖచ్చితమైన ప్రణాళికతో చికిత్స అందించడం వల్ల మంచి ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు. శస్త్రచికిత్స అనంతరం రోగి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, త్వరలోనే సాధారణ జీవన విధానానికి తిరిగి వచ్చే అవకాశముందని వైద్య బృందం వెల్లడించింది. ఈ కార్యక్రమం లో డాక్టర్ తుల అరవింద్ రెడ్డి, డాక్టర్ సుమన్ కృష్ణ, డాక్టర్ నందిని తదితర వైద్యులు పాల్గొన్నారు.

# అప్పులపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోంది: తలసాని



**కేసీఆర్ హయాంలో**
**అప్పులతోనే అభివృద్ధి, సంక్షేమం.. కాంగ్రెస్ రెండున్నరేళ్ల అప్పులకు లెక్క చెప్పాలి**
**ఓటరు జాబితాలపై అప్రమత్తంగా ఉండాలి.. బీజేపీ కుట్రలను అడ్డుకోవాలి**

హైదరాబాద్, జూలై 5 ( వార్త వేదిక సూర్య ): కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులపై కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన జూబ్లీహిల్స్ నియోజకవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో చేసిన అప్పులతోనే రాష్ట్రవ్యాప్తంగా అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్లలో దాదాపు నాలుగు లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి రాష్ట్రానికి ఏం చేసిందో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.

మోసపూరిత ఎన్నికల హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, హామీల అమలుపై ప్రశ్నిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుందాతనం మరిచి అనుచిత భాషలో మాట్లాడుతున్నారని తలసాని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన చరిత్ర బీఆర్ఎస్‌కే దక్కుతుందని, తన ప్రాణాలను పణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. కేసీఆర్‌ను తలచుకోకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నిద్ర పట్టదని ఎద్దేవా చేశారు.

ఓటరు జాబితాల ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో పార్టీ బూత్ స్థాయి ఏజెంట్లు అప్రమత్తంగా వ్యవహరించాలని తలసాని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు అయ్యేలా చూడాలని, అర్హులైన వారి ఓట్లు తొలగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కొన్ని వర్గాల ఓట్లను తొలగించడమే లక్ష్యంగా బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపిస్తూ, దొంగ ఓట్లను గుర్తించి తొలగించడంతో పాటు ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

జూబ్లీహిల్స్ అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ విశేష కృషి చేశారని తలసాని కొనియాడారు. పార్టీ నాయకులు ఐక్యంగా పనిచేస్తేనే బీఆర్ఎస్ మరింత బలోపేతం అవుతుందని, ప్రజల ఆదరణ పొందిన వారికే కార్పొరేషన్ ఎన్నికల్లో అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ఎన్నికల హామీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిరంతరం నిలదీయాలని, హరీశ్ రావు అరెస్టు అక్రమమని ఆరోపించారు. మరో రెండున్నరేళ్లలో తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని వడ్డీతో సహా నెరవేరుస్తామని తలసాని శ్రీనివాస్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.






## 'హెుర్ముజ్'లో ఇరాన్ సర్వీస్ ఫీజు.. అండగా నిలిచిన దేశాలకు ప్రాధాన్యం ఇస్తామని ప్రకటన

**టెహ్రాన్** : హెుర్ముజ్ జలసంధిలో నౌకలపై సేవా రుసుము వసూలు చేసేందుకు ఇరాన్ ప్లాన్ చేస్తోందని ఆ దేశ రాయబారి అబ్దుల్‌రెజా రెహమాన్ ఫాజ్లి కీలక వ్యాఖ్యలు చేశారు. చైనా రాజధాని బీజింగ్‌లో శనివారం జరిగిన ప్రపంచ శాంతి సదస్సులో ఆయన మాట్లాడుతూ.. యుద్ధ సమయంలో ఇరాన్‌కు అండగా నిలిచిన దేశాలకు మాత్రం సేవా రుసుములో ప్రాధాన్యత ఇవ్వబోతున్నట్టు చెప్పారు. ఒమన్‌తో కలిసి ఇరాన్ హెుర్ముజ్‌లో నౌకల రవాణాపై ఏర్పాట్లు చేస్తోందన్నారు. 'హెుర్ముజ్ మా దేశంలో అంతర్భాగం. కాబట్టి మేం కచ్చితంగా సేవా రుసుము వసూలు చేస్తాం.

ఇది టోల్ కాదు. జలసంధి గుండా నౌకలు సులభంగా వెళ్లేందుకు చేస్తున్న ఏర్పాట్లకు, ట్రాఫిక్‌ను నియంత్రించినందుకు మేం తీసుకుంటున్న సర్వీస్ ట్యాక్స్' అని అబ్దుల్ వెల్లడించారు. హెుర్ముజ్‌లో ఎలాంటి టోల్ వసూలు చేయొద్దని అమెరికా షరతు పెట్టినా సరే ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశంగా మారాయి. 60 రోజుల పాటు ఎలాంటి టోల్ వసూలు చేయొద్దని ఇరాన్–యూఎస్ ఒప్పందంలో ఉంది. ఆ తర్వాత ఏమైనా ట్యాక్సులు ఉంటాయా అని ప్రపంచం ఆందోళన చెందుతున్న వేళ.. అబ్దుల్ వ్యాఖ్యలు సంచలనంగా మారాయి.

## రోస్టర్ విధానంతో మాలలకు అన్యాయం..

**కార్మికశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి**

కవాడిగూడ, జూలై 5 : ( వార్త వేదిక సూర్య ):



రోస్టర్ విధానంతో మాలలకు తీవ్ర అన్యా యం జరుగుతున్నదని రాష్ట్ర కార్మికశాఖ మం త్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. మా లల రాజ్యాంగ హక్కులు కాలరాస్తున్న రోస్టర్ విధానాన్ని సవరించాలని డిమాండ్ చేస్తూ 'హలో మాల.. చలో ఇందిరాపార్క్' నినాదంతో మాల ప్రజా ఫ్రంట్ చైర్మన్ డాక్టర్ మంచాల లింగస్వామి ఆధ్వర్యంలో ఆదివారం ధర్నాచౌక్ వద్ద మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు మంత్రి వివేక్, మాజీ మంత్రి సుద్దాల దేవయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోస్టర్ విధానాన్ని సవరించి ఎస్సీ గ్రూప్‌లో ఉన్న మాల, ఇతర 25 కులాల మొదటి రోస్టర్ పాయింట్‌ను 22 నుంచి 16కు మార్చాలని క్యాబినెట్ సమావేశంలో సీఎం రేవంత్‌పై ఒత్తిడి తెస్తానని హామీ ఇచ్చారు.

ఎస్సీ వర్గీకరణతోపాటు రోస్టర్ విధానంతో మాల విద్యార్థులు, నిరుద్యోగ యువతకు అన్యాయం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ధర్నాలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజు ఉస్తాద్, మాల మహానాడు రాష్ట్ర చైర్మన్ ఎం భాస్కర్, గ్రేటర్ హైదరాబాద్ చైర్మన్ బీ కిషన్, గౌరవ అధ్యక్షులు సీహెచ్ రాంచందర్, మాల ప్రజాఫ్రంట్ వైస్ చైర్మన్ డీ విశాల్, కో ఆర్డినేటర్లు నాందేవ్, అంజలి నాయకులు పాల్గొన్నారు.


## ఆరోగ్యశాఖ కాంట్రాక్ట్ సిబ్బందికి 1న వేతనాలు

హైదరాబాద్, జూలై 5 ( వార్త వేదిక సూర్య ): : రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి ప్రతినెలా ఒకటో తేదీన వేతనాలు జమచేయాలని అధికారులు నిర్ణయించారు. సిబ్బందికి ఒకటో తేదీన వేతనాలు అందడంలేదని ఇటీవల 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైన కథనానికి సర్కార్ స్పందించింది.

ఇకనుంచి ఉద్యోగులందరికీ మొదటి తారీఖున డీబీటీ పద్ధతిలో వారి ఖాతాల్లో జీతాలు జమచేయాలని నిర్ణయం తీసుకున్నది. కాగా జూన్ నెలకు సంబంధించిన వేతనాలు మాత్రం నేడు సోమవారం జమ చేయనున్నట్టు అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్ణయంపై వైద్యారోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## భార్య వేధింపులు భరించలేక భర్త ఆత్మహత్య

కరీంనగర్ రాంనగర్, జూలై 5 : ( వార్త వేదిక సూర్య ):



ప్రేమించి పెండ్లి చేసుకున్న భార్య వేధించడంతో భర్త ఆత్మహత్య చేసుకున్న ఘటన కరీంనగర్‌లో చోటుచేసుకున్నది. కరీంనగర్ రూరల్ సీఐ నీరంజన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్ జిల్లా కొత్తపల్లికి చెందిన కల్యాణం రాకేశ్ (27) రెండేండ్ల క్రితం హైదరాబాద్‌కు చెందిన సంజన అలియాస్ వర్షను ప్రేమించి పెండ్లి చేసుకున్నాడు.

ప్రస్తుతం వీరు కరీంనగర్ రూరల్ పరిధిలోని తీగలగట్టపల్లిలో ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్నారు. వీరికి ఇంకా పిల్లలు లేరు. కొంతకాలంగా రాకేశ్‌ను తన తల్లిండ్రులను కలువకుండా, వారితో ఫోన్‌లో మాట్లాడనివ్వకుండా సంజన వేధింపులకు గురిచేస్తున్నది. దీంతో రాకేశ్ ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రాకేశ్ తండ్రి రవి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నారు.



## అంతర్జాతీయ ప్రమాణాలతో కాజీపేట ఆర్ఎంయూ..

**దేశంలోనే నంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతాం**
**ఇక్కడే నెక్స్ట్ జన్ బోగీల తయారీ**
**టెండర్ ప్రక్రియ పూర్తి.. త్వరలోనే ఉత్పత్తి : రైల్వేబోర్డు చైర్మన్ వెల్లడి**

కాజీపేట, జూలై 5 : ( వార్త వేదిక సూర్య ): కాజీపేటలో నిర్మితమవుతున్న రైల్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ (కోచ్ ఫ్యాక్టరీ) భవిష్యత్‌లో దేశంలోనే నంబర్ వన్‌గా నిలుస్తుందని రైల్వేబోర్డు చైర్మన్ సతీశ్‌కుమార్ ఆశాభావం వ్యక్తంచేశారు. కాజీపేట రైల్వే జంక్షన్ శివారు అయోధ్యపురంలో చివరి దశకు చేరిన కాజీపేట రైల్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌ను ఆదివారం ఆయనతోపాటు కేంద్ర బోర్డు అధికారులు, దక్షిణ మధ్య రైల్వే అధికారుల బృందం సందర్శించింది. పనులను క్షుణంగా పరిశీలించి, సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. బోగీల పెయింటింగ్‌లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా చైర్మన్ సతీశ్‌కుమార్ మాట్లాడుతూ..

ఆర్ఎంయూను అధికారులు అత్యాధునిక, సాంకేతిక పరిజ్ఞానం, అంతర్జాతీయ ప్రమాణాలతో అద్భుతంగా నిర్మిస్తున్నట్టు తెలిపారు. ఇందులో భవిష్యత్ తరాలకు కావాల్సిన బోగీలు తయారవుతాయని చెప్పారు. బోగీల ఉత్పత్తి, టెండర్ ప్రక్రియ దాదాపుగా ముగిసిందని, త్వరలో ఉత్పత్తిని ప్రారంభిస్తామని వెల్లడించారు. ప్రస్తుతం ఆర్ఎంయూలో పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయని తెలిపారు. భూనిర్వాసితులు, స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రైల్వే నిబంధల ప్రకారమే ఉంటాయని చెప్పారు. ఆయన వెంట కేంద్ర రైల్వే బోర్డు అధికార బృందంతోపాటు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాత్సవ, సికింద్రాబాద్ డివిజన్ రైల్వే మేనేజర్ గోపాలకృష్ణన్, సీపీఎంఈ బిజయ్‌కుమార్‌రాత్, పీసీఎస్‌సీ అరోమా సింగ్‌ఠాకూర్, పీసీఎస్ఈ విజయ్ కుమార్‌రాత్, పీసీవోఎం పద్మజ ఉన్నారు.

## పిల్లల లైంగిక వేధింపుల ప్రకటనలు తొలగించండి

**మెటాకు కేంద్రం ఆదేశం**




న్యూఢిల్లీ : ఇన్‌స్టాగ్రామ్‌లోని చెల్లింపు ప్రకటనల్లో పిల్లల లైంగిక దోపిడీ, దుర్వినియోగ కంటెంట్ ఉండటంపై కేంద్రం మెటాకు నోటీసులు జారీ చేసిందని ఏఎన్ఐ వార్తా సంస్థ ఆదివారం పేర్కొంది. వెంటనే ఆ తరహా ప్రకటనలను, సమాచారాన్ని తొలగించాలని ఆదేశించింది. ఈ విషయమై ఏడు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని మెటాను కోరింది.

ఇన్‌స్టాగ్రామ్‌లో పిల్లల లైంగిక వేధింపుల మెటీరియల్ ఉందని బీబీసీ పరిశోధనాత్మక కథనం తెలపడంతో కేంద్రం ఈ చర్యలు తీసుకొంది. బీబీసీ కథనం ప్రకారం మోడరేషన్ ప్రక్రియ దాటిన తర్వాతే ఆ తరహా ప్రకటనలు ప్లాట్‌ఫాం మీద కనిపించాయి.

# ఒక్కటి కూల్చేస్తే వంద నిర్మిస్తాం..

**మీ బెదిరింపులకు భయపడం**
**మజ్లిస్ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ సంచలన వ్యాఖ్యలు**



చాంద్రాయణగుట్ట, జూలై 5 : ( వార్త వేదిక సూర్య ): ఒక్క విద్యాసంస్థను కూల్చేస్తే వంద విద్యాసంస్థలు నిర్మిస్తామని చాంద్రాయణగుట్ట మజ్లిస్ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం హైదరాబాద్ గౌస్‌నగర్‌లోని బారిస్టర్ ఫాతిమా ఒవైసీ కేజీ టు పీజీ ఎడ్యుకేషనల్ క్యాంపస్‌లో ఏర్పాటుచేసిన సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఫాతిమా కళాశాల అంశంపై మమ్ములను భయపెట్టాలని చూస్తున్నారు. మేం అవినీతికి పాల్పడలేదు. మీ బెదిరింపులకు తలొగ్గేది లేదు.

మా విద్యాసంస్థలను కూల్చివేస్తామంటున్నరు. ఎలా కాపాడుకోవాలో మాకు తెలుసు. ఒక్కటి కూల్చేస్తే వంద విద్యాసంస్థలు నిర్మిస్తాం. విద్యాసంస్థలున్నా, లేకపోయినా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చూస్తా'మని పేర్కొన్నారు. సాలార్–ఎ–మిల్లత్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ హోదాలో రూ.కోటీ 19లక్షలను 366మంది పేద విద్యార్థుల పేరున ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. అనంతరం ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు, వొకేషనల్ కోర్సుల సర్టిఫికెట్లు అందజేశారు.

**ఫాతిమా కళాశాలపై వివాదం**

సల్కం చెరువు స్థలంలో ఫాతిమా ఒవైసీ కళాశాలను నిర్మించినట్టు హైడ్రా అధికారులు గుర్తించడంతో ఈ వివాదం కోర్టుకు చేరింది. ఎఫ్‌టీఎల్ నిర్ధారణ, చెరువు హద్దులుపై కోర్టు నివేదిక కోరింది. మూడు నెలల గడువు ఇచ్చినా వివరాలు ఇవ్వలేదని కోర్టు అసంతృప్తి వ్యక్తంచేసింది. ప్రభుత్వ భూములపై వారం రోజుల వ్యవధిలో పూర్తి నివేదిక దాఖలు చేయాలని కోర్టు ఆదేశించడంతో సల్కం చెరువు అంశంపై ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ స్పందించారు.

# బొబ్బిలి రూరల్ సీఐ బదిలీ..



## కేవీఆర్ అరెస్ట్ ఎఫెక్ట్

హైదరాబాద్, జూలై 5 ( వార్త వేదిక సూర్య ):: తెలంగాణ జర్నలిస్టు కేవీఆర్‌ను అరెస్టు చేసే విషయంలో అతిగా, అనుచితంగా ప్రవర్తించిన బొబ్బిలి రూరల్ సీఐ శ్రీనివాస్‌పై బదిలీవేటు పడింది. అతడిని విశాఖలోని ఆరిలోవ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు. ఐదు రోజుల క్రితం కేవీఆర్‌ను హైదరాబాద్‌లో అరెస్ట్ చేసిన సీఐ శ్రీనివాస్ బొబ్బిలికి తీసుకెళ్లారు. అయితే, అరెస్ట్ సమయంలో కేవీఆర్ భార్య విజయలక్ష్మి పట్ల అనుచితంగా ప్రవర్తించారు. నేరుగా ఆమెను వెనుక నుంచి కదలకుండా గట్టిగా పట్టుకొన్నారు. మహిళా కానిస్టేబుళు లేకుండా ఓ మహిళపట్ల అతను ప్రవర్తించిన తీరును తెలంగాణ సమాజం మొత్తం తీవ్రంగా ఖండించింది.

అనంతరం కేవీఆర్ భార్య హైదరాబాద్ సరూర్‌నగర్ పీఎస్‌లో సీఐ శ్రీనివాస్‌పై ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు నమోదైన రెండు రోజుల్లోనే సీఐ బదిలీ కావడం చర్చనీయాంశంగా మారింది. ఇదే కేసులో గతంలో కేవీఆర్‌ను అరెస్ట్ చేయడంలో విఫలమైన బాడంగి ఎస్సైని కూడా ఏపీ పోలీసు అధికారులు వీఆర్‌కు పంపినట్టు సమాచారం.

**నా భర్తవి మార్ఫింగ్ వీడియోలు పెట్టారు: రావణ్ భార్య**

యూట్యూబర్ రావణ్‌గా ప్రజలకు పరిచయమున్న తన భర్తపై జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదంటూ ఆయన భార్య అనూష ఆదివారం ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో తిరుగుతున్న వీడియో ఏఐతో సృష్టించినదని, రావణ్ కులాన్ని కూడా వక్రీకరిస్తూ కొన్ని మీడియా సంస్థలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని, కులాలు, మతాల పేరిట జరిగే విద్వేషాలకు తమ కుటుంబం వ్యతిరేకమని అన్నారు. ప్రజలకు వాస్తవాలు చేరాలి కాబట్టి తన భర్తది కమ్మ కులం అని, పేరు కూడా అధికారికంగా రావణే అని స్పష్టత ఇచ్చారు. తమకు ఏ పార్టీలతో సంబంధాలు లేవని, గొంతులేని వర్గాలకు ఒక గొంతుగా నిలువడమే లక్ష్యమని చెప్పారు.

# హిందువులు మూర్ఖులు కాదు... ఆలయాలను దోచుకున్న వారిని క్షమించరు : ఉద్ధవ్ థాక్రే



ముంబై, జూలై 5 : అయోధ్య రామాలయంలో భక్తుల విరాళాలు దుర్వినియోగం, అపహరణపై తమ పార్టీ ఆధ్వర్యంలో 'భగవాన్ రాముడిని రక్షించండి ఉద్యమం' నిర్వహిస్తున్నట్టు శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ థాక్రే ప్రకటించారు. దాదర్‌లోని హనుమాన్ ఆలయం వద్ద ఆదివారం ఉద్యమాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ.. 'నేడు దేశంలో హిందువులు వశీకరణకు గురయ్యారు' అని వ్యాఖ్యానించారు. 'అయోధ్య కేవలం ఒక ట్రైలర్ మాత్రమేనని, కాశీ, మథురలు ఉన్నాయని అంటున్నారు. అక్కడ జరగబోయే దోపిడీ గురించి నాకు ఆందోళనగా ఉంది' అని ఆయన పేర్కొన్నారు.

**అయోధ్య పేరిట రూ. 22 వేల కోట్ల దోపిడీ**

అయోధ్యలో రామమందిరం పేరిట జరిగిన 22 వేల కోట్ల రూపాయల దోపిడీకి అధికార బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లే బాధ్యులని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసం మతాన్ని వాడుకుంటూనే ఎన్నికల వ్యవస్థలను కూడా బలహీనం చేస్తున్నదని విమర్శించారు.

Follow: || సోమవారం || జులై 6, 2026 || సంపుటి : 2, | సంచిక : 47
www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
GENERAL NEWS
https://epaper.vaarthavedikasurya.com
యాదాద్రి భువనగిరి


## సర్ ప్రక్రియ లో ప్రజలకు సహాయం కోసం
# సెప్షల్ క్యాంప్ ఏర్పాటు చేయడం అభినందనీయం

**- టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**

**సంగారెడ్డి ,జులై 05 (వార్తావేదిక సూర్య ):** సంగారెడ్డి పట్టణం లో 24 , 26 వ వార్డుల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్ ఆధ్వర్యం లో సర్ ప్రక్రియ లో ప్రజలకు సహాయం చేసేందుకు ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రెండు రోజుల పాటు కొనసాగిన ఈ క్యాంప్ లో 1500 కు పైగా ఓటర్ల కు మ్యాపింగ్ తో ప్రక్రియ ను పూర్తి చేశారు. ఈ శిబిరాన్ని ఆదివారం టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి సందర్శించారు. పూర్తి చేసిన ఫారాలను మహిళలకు అందజేశారు.





ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడు తూ సర్ ప్రక్రియ పైన, మ్యాపింగ్ ఎలా చేయాలో తెలియని వారి కోసం ప్రత్యేకంగా క్యాంప్ ఏర్పాటు చేసి సహాయం చేయడం అభినందనీయం అన్నారు. ఈ క్యాంప్ ఏర్పాటు చేసిన సంగారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్ ను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఎల్వో లతో పాటు మహమ్మద్ కుతుబుద్దిన్, షేక్ రఫీ, మాజీ కౌన్సిలర్ ఖాజా, జహీర్, అజ్జు, ఆబెద్, హుజేఫా, జాహెద్, అడ్డూ, ఇఫ్తేకర్, రవుఫ్ తదితరులు పాల్గొన్నారు.




# "అవినీతి రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలి"

**- భూపాల్ సమాచార హక్కు కమీషనర్**

**భువనగిరి/వార్త వేధిక సూర్య :-** సమాజంలో అవినీతిని నిర్మూలించేందుకు ప్రతీఒక్కరు కృషి చేయాలని, ఇందుకు సమాచార హక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని సమాచార హక్కు కమీషనర్ డి. భూపాల్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో దళిత బహుజన శ్రామిక యూనియన్, పౌర సంస్థల సంయుక్త నిర్వహణలో ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం పై మూడురోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగ రెండవ రోజు శిక్షణకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ

దళిత గిరిజన సమూహాలు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఇందుకోసం డిబిఎస్ యు , పౌర సంస్థలు చేస్తున్న ప్రయత్నాలను అభినందించారు. చట్టాలను సద్వినియోగం చేసుకొని సమాజాభివృద్ధి, హక్కుల పరిరక్షణ కోసం పనిచేయాలి కానీ దుర్వినియోగం చేయరాదని అన్నారు.

వివక్ష లేని సమాజ నిర్మాణానికి అంకితభావంతో పనిచేయాలని న్నారు.

సీనియర్ న్యాయవాది, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ దర్శనం నర్సింహ మాట్లాడుతూ ఈ చట్టం అమలుకు బాధితులకు, సాక్షుల భద్రత కల్పించి కోర్టు లో సాక్ష్యం సరిగ్గా చెప్పేటట్లు పోలీస్ యంత్రాంగం భరోసా కల్పించాలి అట్లాగే ఈ చట్ట ప్రకారం ఒక వేళ ముద్దాయిలు ఈ కేసుల నుండి తప్పించుకుంటే దానికి సంబంధించిన పోలీస్ అధికారిని బద్యున్ని చేసి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళిత బహుజన శ్రామిక యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గండు నర్సింహ, ప్రజ్వల సెక్రటరీ పి. చిట్టిబాబు. అడ్వకేట్ స్వర్ణలత ప్రసంగించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి జిల్లా ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్




సురుపంగ శివలింగం అధ్యక్షత వహించగా డీవీఎంసీ సభ్యులు బర్రె సుదర్శన్, బండారు రవివర్ధన్, డి బి ఎస్ యు జిల్లా కార్యదర్శి కే. స్వరూప, సి వి ఎం సి సభ్యులు నాగారం శంకర్, శాంతికుమార్, జానీ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్త మృతి తీరని లోటు..

**- సరదా నగర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కుమ్మరి రాము..**



**మొయినాబాద్ మున్సిపాలిటీ జులై 05 (వార్తావేదిక సూర్య ):** బి బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు ఎంకేపల్లి గ్రామ కార్యకర్త డబ్బు కరంచంద్ మృతి పార్టీకి తీరని లోటని ఆయన పార్టీ కోసం ఎనలేని కృషి చేశారని సరదా నగర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ జీవన్ కూడా రాము ఎంకేపల్లి గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు చాకలి శ్రీనివాస్ లు పేర్కొన్నారు. ఆదివారము ఎనకపల్లి గ్రామంలో డప్పు కరంచంద్ దశదినకర్మ సందర్భంగా ఎంకేపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు వారి కుటుంబానికి లక్ష రూపాయల సహాయ ఆర్థిక అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ ఎన్కెపల్లి గ్రామంలో డప్పు కరంచంద్ తనదైన శైలిలో పార్టీ కోసం ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు ఆయన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పార్టీ నాయకులను గ్రామస్తులను ఎంతో బాధకు కలిసిందని అన్నారు పార్టీలో కష్టపడి పనిచేస్తున్న వ్యక్తులు ఇలాంటి సంఘటనలకు గురై మృతి చెందడం పార్టీకి తీరని లోటు అని పేర్కొన్నారు వారి కుటుంబం అన్ని విధాలుగా ఉండేందుకు రాష్ట్ర బి ఆర్ ఎస్ పార్టీ అధినాయకులు కేటీఆర్ కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపినట్లు సూచించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు సుకూర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సింహ్మ మృతదేహానికి నివాళి



**మోత్కూరు, జూలై 05 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని బుజిలాపురం గ్రామంలో కసగాని నర్సింహ్మ ఆదివారం అకాల మృతి చెందారు. ఆయన మృతదేహానికి 10 వార్డు కౌన్సిలర్ నల్ల మధు యాదవ్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానికులు వర్రె రాములు, అశోక్ ,మల్లయ్య, చీర బోయిన రాములు,జటంగి రాములు, పరుశరాములు తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్



**మోత్కూరు, జూలై 05 ( వార్తా వేదిక సూర్య ):** ఆలేరు మండలం సాయి గూడెం గ్రామానికి చెందిన ఊదారి ధనమ్మబి శ్రీను దంపతుల కుమార్తె కళ్యాణి వివాహం రామకృష్ణతో మోత్కూరు లోని జి.ఎం.ఆర్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగింది. ఈ నూతన వధూవరులను తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదారి కిషోర్ కుమార్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఈదునూరి కృష్ణ, బారాస రాష్ట్ర నాయకులు నేవూరి ధర్మేందర్ రెడ్డి, మండల, పట్టణ అధ్యక్షులు పోన్నెబోయిన రమేష్, జంగ శ్రీను,అడ్డ గూడూరు మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేశం రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షులు కొండ సోంమల్లు, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, జిల్లా నాయకులు మర్రి అనిల్, స్థానిక నాయకులు దాసరి తిరుమలేష్, కూరెళ్ల పరమేష్,దబ్బేటి రమేష్, బోడ శ్రీను, బందెల శ్రీను, కూరెళ్ల పరమేష్, పొన్నెబోయిన మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

# సాహితీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్

**-- రక్తదాన శిబిరం విజయవంతం**

**సంగారెడ్డి, వార్త వేదిక సూర్య, జులై 5:** సంగారెడ్డిలోని సాహితీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత న్యూరో, ఆర్థో, డయాబెటిక్ మెగా హెల్త్ క్యాంప్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సాహితి రాము మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో ఈ ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ శిబిరంలో పక్షవాతం, వెన్ను--మెడ నొప్పులు, ఫిట్స్, తలనొప్పి, కీళ్ల సమస్యలు, మధుమేహం తదితర వ్యాధులకు సంబంధించి నిపుణులైన వైద్యులు పరీక్షలు నిర్వహించి, ఉచిత వైద్య సలహాలు అందించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగిన ఈ మెగా హెల్త్ క్యాంప్‌కు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. అదే సందర్భంగా సాహితి రాము జన్మదినం పురస్కరించుకుని నిర్వహించిన రక్తదాన శిబిరంలో సుమారు 100 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదాతలను అభినందిస్తూ, సమాజ సేవలో భాగంగా రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ సాహితి రాము ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.



# సమాజహితమే ఎమ్మార్పీఎస్ ఉద్యమతత్వం..

**ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి.**

**అత్యధిక జనాభా కలిగిన మాదిగలు విద్య, విజ్ఞానం, నైపుణ్యం, సృజనాత్మకతలను ఆయుధాలుగా చేసుకొని అన్ని రంగాల్లో ఎదగాలి.**

**ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా మాజీ అధికార ప్రతినిధి బక్కని రవి మాదిగ**

**మహేశ్వరం జులై 5 వార్త వేదిక సూర్య**
సమాజ హితమే ఎమ్మార్పీఎస్ ఉద్యమ తత్వమని, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ, నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ సాధించడమే కాక తమ పోరాటాల ద్వారా సమాజానికి అనేక సంక్షేమ ఫలితాలను అందించి రేపటి తరాల భవిష్యత్తుకు చెరగని చరిత్రను నిర్మించిన ఎమ్మార్పీఎస్ జెండాను ప్రతి గ్రామంలో ఎగరవేయాలని అందుకోసం జూలై 7న ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ వేడుకలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా మాజీ అధికార ప్రతినిధి బక్కని రవి మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బక్కని రవి మాదిగలి మాట్లాడుతూ " తరతరాలుగా విద్యాపరంగా, సామాజికంగా, సాంస్కృతికంగా, ఆర్థికంగా వెనకబాటుతనానికి గురైన మాదిగ ప్రజలు విద్యా, విజ్ఞానం, నైపుణ్యం, సృజనాత్మకతలను ఆయుధాలుగా చేసుకొని అన్ని రంగాల్లో ఎదగడానికి నడుం బిగించాలని కోరారు. మాదిగల కోసం ముప్పై ఏళ్లుగా జరిగిన రాజీలేని పోరాటం విజయవంతమై తెలంగాణలో, ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ వర్గీకరణ అమలు జరుగుతుందని అన్నారు. ఈ విజయానికి కారణం ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజలు అందించిన సహకారమే అని అన్నారు. దేశంలో ఎన్నో కుల ఉద్యమాలు పుట్టినప్పటికీ లక్ష్యం సాధించే వరకు ఏ ఉద్యమం లబడలేకపోయాయి కాని ఎమ్మార్పీఎస్ మాత్రమే సజీవంగా నిలబడి లక్ష్యం చేరిందని దానికి సమాజం ఇచ్చిన సహకారమే ప్రధాన కారణమని అన్నారు. దేశంలో గాంధీ నడిపిన స్వాతంత్ర ఉద్యమం తర్వాత అంబేద్కర్, నడిపిన ఆత్మగౌరవ పోరాటం తర్వాత బలమైన సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ ఉద్యమమేనని అన్నారు. మ్మార్పీఎస్ ఉద్యమాన్ని కులం వరకే పరిమితం చేయకుండా సామాజిక ఉద్యమంగా మందకృష్ణ మాదిగ, నిర్మించారని, వారి సమర్థవంతమైన నాయకత్వంలో పాలకులు చేయలేని అంశాలను, ప్రతిపక్షాలు, రాజకీయ పక్షాలు మాట్లాడలేని అంశాలను ప్రధాన ఎజెండాగా చేసుకుని పీడిత వర్గాల ఆకాంక్షల కోసం కొట్లాడే ఉద్యమంగా మలిచారని గుర్తు చేశారు. జులై 07న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావమే కాదు ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ,జన్మదినం కాబట్టి వారి జన్మదిన వేడుకలు ఘనంగా జరపాలని కోరారు. విద్యా ప్రాముఖ్యత మా సంఘ ప్రజల్ని చదువుపట్ల చైతన్యం చేస్తున్న మనం ప్రస్తుతం టెన్త్ ఇంటర్లో ప్రధమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించాలని కోరారు. విద్య ద్వారానే విముక్తి సాధ్యం కాబట్టి మన వర్గాల ప్రజల్ని విద్యపై చైతన్యం చేయాలని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేయించిన సామాజిక, ఆర్థిక, కుల గణన సర్వేలో తెలంగాణలో అత్యధిక పేదరికం కలిగి ఉన్న కులంగా మాదిగలే ఉన్నారని తేలిందని, అలాగే భూమిలేని వారిలో , ఆస్తులు లేని వారిలో, మరియు రోజువారి కూలి పని చేసుకుంటున్న వారిలో మాదిగలే మొదటి స్థానంలో ఉన్నారని స్పష్టంగా బయటపడిందని అన్నారు. అందువల్ల పేదరికం, వెనుకబాటుతనం,



నిరక్షరాస్యతను తొలగించుకోవడం కోసం, సామాజిక అభివృద్ధి కోసం రాజకీయాలకతీతంగా మాదిగ జాతి ఐక్యమత్యంతో ముందుకు సాగాలని అన్నారు. అందులో భాగంగా నడుపుతున్న ప్రతి పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఒక బలమైన ఆశయంతో సామాజిక ఆర్థిక రాజకీయ అసమానతల లేని నూతన సమాజ నిర్మాణం కాంక్షిస్తూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం తన ప్రయాణాన్ని కొనసాగిస్తుందని అన్నారు.

# మోత్కూరు నుంచి సమరబేరి తరలిన టి.ఆర్ పి నాయకులు

**మోత్కూరు, జూలై 05 ( వార్త వేదిక సూర్య):** భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న తెలంగాణ రాజ్యాధికార సమరభేరి సభకు మోత్కూరు మండలం నుంచి టి ఆర్ పి నాయకులు,ప్రజలు అధిక సంఖ్యలో తరలి వెల్లారు.

ఈ సమరభేరికి తరలివెళ్లిన వారిలో టిఆర్పి మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్, జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, గడ్డం నర్సింహ్మ, ఖాజామియా తదితరులు. ఉన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సోమవారం జులై 6, 2026
సంపుటి : 2, సంచిక : 47
Follow:




# విద్యారంగం సమస్యలపై నేడు మోత్కూరులో రౌండ్ టేబుల్ సమావేశం



**మోత్కూరు, జూలై 05 ( వార్తా వేదిక సూర్య ) :** రాష్ట్రంలో 23 వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేత నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని తెలంగాణ క్రాంతిదళ్ మండల కోఆర్డినేటర్ కొంపల్లి వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్య సరిపడ లేదని షాక్ తో పాఠశాలను మూసివేత నిర్ణయం తీసుకోవడం వల్ల పేద మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని మన ఊరు బడిని మనమే కాపాడుకుందాం అనే అంశంపై ఈ నెల 6నమోత్కూరులోని ఆర్యవైశ్య భవనంలో తెలంగాణ క్రాంతి దళ్ మండల కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి తెలంగాణ క్రాంతి దళ్ వ్యవస్థాపక అధ్యక్షులు సంగం రెడ్డి పృధ్వీరాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశానికి పార్టీలకతీతంగా పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి కూరెళ్ళ ఉదయ్ కుమార్, కార్యదర్శి బందెల శ్రీను, సహాయ కార్యదర్శి మెంట స్వామి ఉన్నారు.

# అర్హులైన పేదలకు ఇల్లు కట్టుకునేందుకు ప్రభుత్వం కృషి చేయాలి

**- అఖిలభారత యాదవ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముదిగొండ రవి యాదవ్**

**- హిమాయత్ నగర్ లో ఇండ్ల స్థలాల కోసం లబ్ధిదారుల రిలే నిరాహార దీక్ష.. పదో రోజు...**



**మొయినాబాద్ మున్సిపాలిటీ జూలై 05 (వార్తా వేదిక సూర్య)** అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వం అప్పట్లో ఇచ్చిన ఇండ్ల స్థలాలలో ఇండ్లు కట్టుకునేందుకు కృషి చేయాలని అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముదిగొండ రవి యాదవ్ హిమయత్ నగర్ గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యుడు మాలయాదయ్య లు పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండల మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ రెవెన్యూ సర్వే నంబర్ 151 లో అప్పట్లో 290 మందికి ఇండ్ల పట్టాలు అప్పటి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పిరియడ్లో కాంగ్రెస్ ప్రభుత్వం అందజేసింది ఇల్లు కట్టుకునేందుకు అనుమతించాలంటే పది రోజుల నుంచి లబ్ధిదారులు గ్రామంలోని నాలుగు యువజన సంఘాల అధ్యక్షులు అర్హులైన వారితోపాటు గ్రామస్తులతో కలిసిరిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు ఈ దీక్షకు తెలంగాణ రాష్ట్ర అఖిలభారత యాదవ సంఘం కార్యవర్గ సభ్యులు ముదిగొండ రవి యాదవ్ మాజీ వార్డు సభ్యుడు మాల యాదయ్యపాల్గొని సంఘీభావం తెలిపారు ఆయన మాట్లాడుతూ సర్టిఫికెట్లు ఉన్న లబ్ధిదారులందరూ పాల్గొనాలని కోరారు . గత పది పన్నెండు సంవత్సరాల నుంచి పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన ప్రభుత్వము కొన్ని కారణాలవల్ల కేసు ఉండడంతో ఇండ్లు కట్టుకోలేకపోయారని కేసు పరిశీలన పూర్తయి ందని ఇప్పుడు సర్టిఫికెట్లు ఉ న్న లబ్ధిదారులతో పాటు అర్హులైన లబ్ధిదారుల ందరినీ గుర్తించి ఇండ్లు కట్టుకునేందుకు ప్రభుత్వం అనుమతిం చాలని పేర్కొన్నారు హిమాయత్ నగర్ గ్రామంలో అనేకమంది పేదలు ఇండ్లు ఇండ్ల స్థలాలు లేక ఇబ్బందులు కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్నారని అర్హులైన వారందరినీ ఇప్పటికైనా ప్రభుత్వము ఆలోచించి ఇల్లు నిర్మించుకునేందుకు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలోమాజీ గ్రామపం చాయతీ వార్డు సభ్యులు మాల యాదయ్య దోమ మల్లేష్ మాజీ శాంతి యువజన సంఘం అధ్యక్షుడు మల్లేష్ మహేందర్ యాదవ్ యువజన సంఘాల అధ్యక్షులు సభ్యులు గ్రామస్తులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.




# భువనగిరి గడ్డపై తెలంగాణ రాజ్యాధికార సమరభేరి

- **దొరల గడీలు బద్దలు కొడతామన్న తీన్మార్ మల్లన్న!**
- **ల్యాండ్ సీలింగ్ యాక్ట్ సవరణ చేసి భూములు పంచుతాం**
- **సర్జికల్ స్ట్రైక్ 59 తో రెడ్లకు, వెలమలకు అల్టిమేటం...**
- **ఆకట్టుకున్న బెల్లి లలిత, మారోజు వీరన్న,సాంబశివుడు స్పీచ్...**
- **ఇక రెడ్లకు,వెలమలకు కౌంట్ డౌన్ స్టార్ట్**
- **ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి పార్టీలో చేరిన డాక్టర్ బిక్షపతి...**
- **మాజీ మావోయిస్టు పిట్టల శంకర్ సైతం చేరిక**



**భువనగిరి/వార్త వేధిక సూర్య :-** యాదాద్రి భువనగిరి జిల్లాలోనీ ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్లో ప్రతిష్టాత్మకంగా జరిగిన 'రాజ్యాధికార సమరభేరి' బహిరంగ సభకు లక్షలాదిగా బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ ప్రజలు హాజరయ్యారు.సంస్కృతిక కార్యక్రమాలు,ఒగ్గు కథలు,బీసీల బతుకులపై నాటికి సభకు,నృత్యాలు సభకు హాజరైన ప్రజలను ఉ త్తేజపరిచాయి...ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న అధికార ఆధిపత్య కులాలపై నిప్పులు చెరిగారు. దశాబ్దాలుగా తెలంగాణను ఏలుతున్న దొరల పరిపాలనకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని ఆయన సమరశంఖం పూరించారు. ఒక జర్నలిస్టు కోణంలో ఈ సభలో మల్లన్న ప్రస్తావించిన సంచలన విషయాలు అక్కడున్న ప్రజలను ఆశ్చర్యానికి గురిచేశాయి.అంతకు ముందు సభకు ముఖ్య అతిథులుగా హాజరైన బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు దేవల్ల సమ్మయ్య, ఏం బి టీ పార్టీ ప్రతినిధి అంజద్ ఉల్లా ఖాన్,ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి పార్టీలో చేరిన డాక్టర్ బిక్షపతి,సభ కోసం అమెరియా నుండి వచ్చిన వెంకట మారోజు మాట్లాడారు...ఈ సంధర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ ఉద్యోగాల్లో,వ్యాపారాల్లో బీసీలు వెనకబడి పోవడానికి కారణం రాజ్యాధికారం లేకపోవడమే అని అన్నారు.బీసీ ముఖ్యమంత్రి అయినప్పుడే బీసీల బ్రతుకులు మారుతాయని,యువతకు సరైన ఉద్యోగాలు లభిస్తాయని అన్నారు. అధికారంలోకిచ్చిన వెంటనే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి ఆర్టీసీ కార్మికులను మోసం చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అగ్రవర్ణ పార్టీలను ఇక బీసీలు నమ్మకూడదని బీసీలు బీసీ పార్టీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఏం బీ టీ ప్రతినిధి అంజద్ ఉల్లా ఖాన్ మాట్లాడుతూ బీసీల కోసం మల్లన్న ఏర్పాటు చేసిన పార్టీతో మా ఎమ్ బి టీ పార్టీ కలిసి పని చేస్తుందని,ఎన్నికల్లో పోటీ చేస్తుందని స్పష్టం చేశారు.2028లో బీసీల ప్రతినిధిగా మల్లన్న ముఖ్యమంత్రి అవుతాడని అన్నారు.ప్రభుత్వ డాక్టర్ గా చేస్తూ బీసీల కోసం తన ఉద్యోగానికి రాజీనామా చేసి మల్లన్న వెంట నడవాలని నిర్ణయించుకున్నట్లు డాక్టర్ బిక్షపతి అన్నారు.ఈ సందర్భంగా సభ వేదిక నుండి తన రాజీనామా ప్రకటించి పార్టీలో చేరారు..బీసీల కోసం నిరంతరం కొట్లాడుతున్న మల్లన్నకు తోడుగా బీసీ రాజ్యం స్థాపన చేసే వరకు ఆయన వెంట నా ప్రయాణం కొనసాగుతుందని తెలిపారు...అనంతరం మల్లన్న మాట్లాడుతూ...

**బీసీల జనాభా ఎంత? దొరల సీట్లు ఎన్ని?**

తెలంగాణలో 3 కోట్ల 54 లక్షల బీసీ జనాభా ఉంటే, కేవలం 42 వేలు ఉన్న వెలమలు, 17 లక్షలు ఉన్న రెడ్లు ముఖ్యమంత్రి పీఠాలు, మంత్రి పదవులు అనుభవిస్తున్నారని మల్లన్న గణాంకాలతో సహా ఫీ పి టి ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గజ్వేల్‌లో 481 మంది వెలమలు ఉంటే ఆ కులం వ్యక్తి సీఎం అవుతున్నాడని, సిద్దిపేటలో 403 ఓట్లు, సిర్పూర్ కాగజ్‌నగర్‌లో 101 ఓట్లు ఉన్న వెలమలు ఎమ్మెల్యేలు అవుతున్నారని ఆయన మండిపడ్డారు. అదే సమయంలో 30 లక్షల మంది ఉన్న ముదిరాజ్‌లు మాత్రం మంత్రి పదవి కోసం దశాబ్దాలుగా ఎదురుచూడాల్సిన దుస్థితి నెలకొందన్నారు.సర్జికల్ స్ట్రైక్ 59' – కౌంట్‌డౌన్ షురూ!

రాష్ట్రంలో ఉన్న 59 మంది రెడ్డి, వెలమ, కమ్మ ఎమ్మెల్యేలను రాజకీయంగా బొందపెట్టేందుకు భువనగిరి వేదికగా 'సర్జికల్ స్ట్రైక్ 59' అనే బృహత్తర ఆపరేషన్‌ను మల్లన్న ప్రారంభించారు. సరిగ్గా 884 రోజుల 5 గంటల 2 నిమిషాల 43 సెకండ్లలో తెలంగాణలో బీసీ ముఖ్యమంత్రి కాబోతున్నాడని సభావేదికపై కౌంట్‌డౌన్ టైమర్ ఆన్ చేశారు. నల్గొండ జిల్లాలోని రెడ్డి ఎమ్మెల్యేలు, మంత్రులను ఇకపై అసెంబ్లీ గేటు కూడా దాటనివ్వబోమని ఆయన మాస్ వార్నింగ్ ఇచ్చారు.

**బీసీల భూములను రెడ్లు గుంజుకున్నారు!**



1948లో నిజాం నవాబు తెలంగాణలోని భూములను బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రాసిస్తూ ఒక కాగితం ఇచ్చి వెళితే, అప్పటి రెవెన్యూ మంత్రి కొండా వెంకట రంగారెడ్డి (ప్రస్తుత ఎంపీ చేవెళ్ల విశ్వేశ్వర్ రెడ్డి తాత) ఆ కాగితాలను చింపేసి దాచిపెట్టారని, ఆ భూములను దొరల పేర్ల మీదకు మార్చారని మల్లన్న సంచలన ఆరోపణలు చేశారు. పి.వి. నరసింహారావు ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని తెచ్చినప్పుడు రెడ్లు అడ్డుకుంటే, ముదిరాజ్ బిడ్డ జగన్నాథరావు ఆ బిల్లు పాస్ చేయించారని గుర్తుచేశారు. దొరల చేతుల్లో ఉన్న ఆ పురంబోకు, ఇనాం భూములను గుంజుకొని తిరిగి పేదలకు పంచడమే తెలంగాణ రాజ్యాధికార పార్టీ లక్ష్యమన్నారు.బీసీ ఉద్యమంలోకి మేధావులు, మాజీ నక్సలైట్లుమన బిడ్డలకు 42% ఉద్యోగాలు రావాలని మల్లన్న డిమాండ్ చేశారు. బీసీలకు రాజ్యాధికారం సాధించే ఉద్యమం కోసం డాక్టర్ భిక్షపతి తన ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి మల్లన్నతో కలిసి రావడం ఈ సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే, మాజీ మావోయిస్టు నేత పిట్టల శంకరన్న, మంత్రి సీతక్క కంటే సీనియర్ నక్సలైట్ అయిన పటేల్ వనజమ్మ అడవిని వదిలి తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారని, ప్రజలకు అందుబాటులో ఉంటారని ప్రకటించారు.

అమరుల స్ఫూర్తి.. ఎన్ఆర్ఐల మద్దతు

ఈ చారిత్రక సభ కోసం అమెరికా నుంచి వెంకట్ మహారాజ్ లాంటి ఎన్ఆర్ఐలు వచ్చారని, అగ్రవర్ణాల లాగే బీసీ, ఎస్సీ, ఎస్టీ ఎన్ఆర్ఐలు కూడా ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. భువనగిరిలో 17 ముక్కలుగా దారుణ హత్యకు గురైన బెల్లి లలితక్క, కోనపురి సాంబశివుడు, మారోజు వీరన్న, గద్దరన్న, చాకలి ఐలమ్మ, కొండా లక్ష్మణ్ బాపూజీల పోరాట స్ఫూర్తిని ఈ సభలో మల్లన్న గుర్తుచేస్తూ, వారి గొంతులతో (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సభికులకు సందేశాలను వినిపించారు.

**రాయగిరి రైతులకు భరోసా.. దొరలకు హెచ్చరిక**

మునుగోడు, భువనగిరి, నల్గొండ, నిర్మల్, కొడంగల్ వంటి పలు నియోజకవర్గాల్లో 59 ఏళ్లుగా రెడ్లే ఎమ్మెల్యేలు అవుతున్నారని, 2028లో ఆయా స్థానాల్లో బీసీ (యాదవ, గౌడ, ముదిరాజ్, పద్మశాలి) బిడ్డలే ఎమ్మెల్యేలు అవుతారని ఆయన స్పష్టం చేశారు. కన్నీళ్లు పెడుతున్న రాయగిరి రైతులకు తమ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దొరలు మర్యాదగా తప్పుకుంటే సరే, లేదంటే వారిని మెడలు పట్టి బయటికి గెంటుతామని హెచ్చరిస్తూ, రాబోయే ఎన్నికల తర్వాత అసెంబ్లీని బీసీ బిడ్డలతో నింపుతామని స్పష్టం చేశారు. ఈ సభ బీసీల ఆత్మగౌరవ పోరాటానికి నాందిగా నిలిచిందని,రాబోయే రోజుల్లో బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ పోరాడుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యవర్గ సభ్యులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు, జిల్లాల నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# అమెరికా జాతీయస్థాయిలో ఎఫ్ బి.ఎల్. ఏ పోటీల్లో తెలుగు విద్యార్థి ప్రతిభ



**మోత్కూరు, జూలై 05 ( వార్తా వేదిక సూర్య ):** అమెరికా టాంపా (ఫ్లోరిడా ) నగరానికి చెందిన తెలుగు విద్యార్థి శౌర్య తేజ జాతీయస్థాయిలో ఎఫ్ బి ఎల్ ఏ పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచారు. ఈ యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సుద్దాల గ్రామానికి చెందిన సౌర్య తేజ గత కొంతకాలంగా అక్కడే స్థిరపడ్డారు. ఎక్స్ప్లోరింగ్ టెక్నాలజీ విభాగంలో దేశాలు జరిగిన పోటీల్లో 4వ స్థానం సాధించి తెలుగు వారికి గర్వ కారణంగా నిలిచారని శౌర్య తేజ తల్లిదండ్రులు జ్వాల చైతన్య సుద్దాల హిమబిందు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. శౌర్య ఇటీవల విలియమ్స్ మిడిల్ మార్కెట్ పాఠశాలలో 8వ తరగతి పూర్తి చేసుకొని రానున్న విద్యా సంవత్సరంలో 9వ తరగతిలో ప్రవేశించనున్నారని చెప్పారు చిన్ననాటి నుండి సాధారణ మేదస్సు కనబరచిన శౌర్య గణితంలో పర్ఫెక్ట్ స్కోరు సాధించి ఫ్లోరిడా గవర్నర్ అవార్డును ఇప్పటికే రెండుసార్లు అందుకున్నారని తెలిపారు. ఇష్టమైన పజిల్స్ పరిష్కరించడం సుమారు 30 సెకన్లను రూబిక్ క్యూబ్ పూర్తి చేయడం అతని ప్రత్యేకత అని పేర్కొన్నారు. విద్యతోపాటు సంగీతంలోనూ రాణిస్తున్న శౌర్య షియావో వయోల రాణిస్తున్నారన్నారు. జాతీయస్థాయిలో శౌర్య విజయం సాధించడం తెలుగు సమాజానికి గర్వకారణం గా నిలుస్తుందని సుద్దాల గ్రామస్తులు హర్షంవ్యక్తం చేస్తున్నారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**